# నేరాల నియంత్రణకు.. చర్యలు తీసుకోవాలి

**- ఆదోని రూరల్ సర్కిల్ పోలీస్‌స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపిఎస్**

**ఆదోని, అక్టోబరు 15, ప్రభాతవార్త**
నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపిఎస్ అన్నారు. మంగళవారం ఆదోని రూరల్ సర్కిల్ పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపిఎస్ వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నింధితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించి విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది వివరాలు, పనితీరు గురించి ఆరా తీశారు. సిబ్బంది సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలపై గట్టి నిఘా ఉంచాలన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిపై చర్యలు తీసుకోవాలననా న్నరు. జిల్లా ఎస్పీతో పాటు డిఎస్పీ సోమన్న, సిఐలు ప్రసాద్, గుణశేఖర్‌బాబు, నల్లప్ప, తాలుక ఎస్ఐ రామాంజనేయులు, ఇస్వి ఎస్ఐ చంద్ర, పెద్దతుంబళం ఎస్ఐ మహేష్‌కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ వేణుగోపాలరాజు వున్నారు.




కర్నూలు । నంద్యాల
వార్త
16 అక్టోబర్, 2024 బుధవారం పేజీలు 4


# అవి చిరుత పాదాల అడుగులే..!

**- ట్రాఫి కెమెరాలు ఏర్పాటు చేస్తాం**
**- వెలుగోడు రేంజర్ పీఎంప ఖాన్**

**మిడుతూరు, అక్టోబర్15, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన మిడుతూరు సమీపంలోని సమ్మర్ స్టోరేజ్ నీళ్ల ట్యాంకు పరిధిలో గుర్తించిన అడుగులు అవి చిరుత పులివేనని వెలుగోడు రేంజర్ పీఎంప ఖాన్ అన్నారు. గత రెండు రోజులుగా సమ్మర్ స్టోరేజ్ పరిదిలో చిరుత సంచరిస్తుందని, దానిని చూశామని, వాటి అడుగులు కూడా కనబడుతున్నాయని, సమ్మర్ స్టోరేజ్‌లో పనిచేస్తున్న సిబ్బంది అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో రేంజర్ ఖాన్ సంఘటనా స్థలానికి చేరుకుని పాదాల అడుగులు పరిశీలించి అవి చిరుత అడుగులేనని నిర్ధారించారు. ఈ విషయంపై రేంజర్ మాట్లాడుతూ చిరుత ప్రమాదకారి కాదని, తన పని తాను చేసుకుపోతుందని, ఏదైనా అలజడి రేపితే అప్పుడే సమస్యలు మొదలవుతాయన్నారు. చిరుత రోజుకు 22 కి.మీ. నడుస్తుందని, దాదాపు ఇక్కడి నుంచి నల్లమల ఫారెస్టులోకి వెళ్లిపోయి ఉంటుందన్నారు. ఏదేమైనా ఈ ప్రాంతంలో ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, చిరుత సంచారం గురించి ఏదైనా సమాచారం అందితే తన దృష్టికి తీసుకురావాలని రేంజర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బీఓ శ్రీనివాసులు, అటవీశాఖ సిబ్బంది వాసు, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.



# ఢమరుకనాదంతో దద్దరిల్లిన.. దేవరగట్టు..!

- 51 జరికలకు ఇనుపగొలుసును తెంపిన గొరవయ్య గాదిలింగ
- అశేష భక్తజనుల మధ్య గొరవయ్యల ఆటలు, ఇనుప గొలుసు తెంపు కార్యక్రమాలు







**ఆలూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త**
రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి దసరా బన్నిఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం సింహాసన దేవాలయంలో కొలువైన శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు పురోహితులు రవిశాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాసన దేవాలయానికి ఇనుప గొలుసును కట్టి పూజలు నిర్వహించారు. గొరవయ్య గాదిలింగ దుర్రుగోబరాక్ అంటూ ఇనుపగొలుసును 51జరికలకు తెంపాడు. అంతకుముందు ఆంధ్రా, కర్ణాటక రాష్ట్రాల నుండి వేలాది మంది గొరవయ్యలు పెద్దసంఖ్యలో తరలివచ్చి పిల్లనగ్రోవి ఊదుతూ, గిన్నెలో పాలు తాగుతూ, కొరడాలతో కొట్టుకుంటూ వివిద భంగిమల్లో వారు చేసిన నృత్యాలు, విన్యాసాలతో దేవరగట్టు ప్రాంగణం ఢమరుకనాథంతో దద్దరిల్లింది. అనంతరం దేవదాసినుల క్రీడోత్సవం, వసంతోత్సవం కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులు తిమ్మప్ప, మల్లన్నగౌడ్, డెక్యానాయక్‌ల ఆద్వర్యంలో వైభవంగా జరిపించారు. గొలుసు తెంపే కార్యక్రమానికి వేలసంఖ్యలో భక్తులు ఉదయం నుండే తమ పిల్లాపాపలతో దేవరగట్టుకు చేరుకొని స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 7వ తేదీ నుండి ప్రారంభమైన శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలు, కంకణ విసర్జణ కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిశాయి. బుధవారం శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తులు నెరణికి గ్రామం చేరడంతో బన్ని ఉత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య, ఆలూరు సిఐ శ్రీనివాసనాయక్ ఆద్వర్యంలో ఎస్ఐలు బాలనరసింహులు, వెంకటనరసింహులు, చంద్రలు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తాదులకు ఆలయ నిర్వాహకులు అన్ని వసతులు కల్పించారు. ఉత్సవాల సందర్భంగా దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అదంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీడని వర్షం... రైతన్న కలవరం



**కొత్తపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్తః**
గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతన్న కలవరం చెందుతున్నారు. కొత్తపల్లి మండలంలోని ఎం లింగాపురం, ఎదురుపాడు, ముసలిమడుగు, గుమ్మాడాపురం గ్రామాల్లో మొక్కజొన్న కోసిన రైతులు విత్తనాలు అరక దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుద్యాల సమీపంలోని పొగాకు పంటలో నీరు అగిందని దీంతో మొక్కలు దెబ్బతింటున్నాయని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రహదారిపై గుంతలు.. ప్రయాణికులకు తప్పని తిప్పలు



**కొత్తపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్తః**
కొత్తపల్లి మండలంలోని కొక్కెరంచ నుంచి ఆత్మకూరు వెళ్లె దారి గుంతల మయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈరహదారిపై కొక్కెరంచ, ఎదురుపాడు, జడ్డువారిపల్లి, కొత్తమాడుగుల గ్రామాల ప్రజలు నిత్యం ఆత్మకూరు పట్టణానికి రాకపోకలు సాగిస్తుంటారు. పలుచోట్ల గుంతలు ఏర్పడి తీవ్ర ఇబ్బందులు పడుతన్నామని ప్రయాణికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి గుంతలు పూడ్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.



## దేశ భవిష్యత్తుకు.. నారీ శక్తి ఎంతో అవసరం

**: నంద్యాల జిల్లా కలెక్టరు రాజకుమారి**




**నంద్యాల, అక్టోబరు 15, ప్రభాతవార్తప్రతినిధి**
మన దేశ భవిషత్తుకు నారీ శక్తి ఎంతో అవసరము ఉందని అ దిశలో పయనించేందుకు మొక్కవోని దీక్షతో వచ్చిన అవకాశాలను అంది పుచ్చుకొని దృడ సంకల్పముతో ముందుకు వెల్లాని జిల్లా కలెక్టరు రాజకుమారి బాలికలకు సూచించారు. మంగళవారము కలెక్టరేట్ ని సెంటినరీ హాల్లో అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందులో కలెక్టరు పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంబించారు. ఇందులో స్త్రీ శిశుసంక్షేమ శాఖ పిడి లీలావతి వరల్డ్ విజన్ స్వచ్ఛందసేవాసంస్థ ప్రతినిధి తిరుపతిరావు, గర్ల్స్ డెవలప్‌మెంటు అఫీసరు సువరణ డిప్యూటి డియంహెచ్‌ఓ శారదాబాయి అద్వకేట హిమభిందు మదర్ సొసైటీ షొండరురామారావు సాంఘిక సంక్షేమ అదికారి చింతామని, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ విద్యార్థినీలల్లో సృజనాత్మకత అలోచనలు రేకెత్తించి ఏదైన సాదించగలమన్న స్పూర్థిని తీసుకొచ్చారు. ప్రతి ఏటా అంతర్జాతీయ బాలికల దినోత్సవము జరుపుకుంటామని ఈ ఏడాదిదేశ ధవిసత్తు కోసం బాలికల దృష్టి అనే ధీమ్‌తో బాలికలు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికి అకుంఠిత దీక్షతో ముందుకు వెల్లి సాదించే తపన ఉండాలన్నారు. అకడమిక్ విద్యతో పాటు బాలికలో దాగి ఉన్ననిద్రాణమైన శక్తిని వెలిక తీసి ప్రోత్సహించే బాద్యత తల్లిదండ్రులు గురువులదేనన్నారు. విద్యార్థులు ఉత్తీర్ణతతో పాటు పోటీ పరీక్షలకు కూడా సిద్దమై తాము అనుకున్న లక్ష్యాన్ని సాదించేందుకు విశేష కృషి చేయాలన్నారు. వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని మరింత ప్రతిభ కనబరిచేందుకు విద్యార్థి దశ నుండే ఉత్సాహముతో ముందుకెళ్లాలన్నారు. ప్రతి విషయాన్ని విశ్లేషించి తెలియని విషయాలను మొహమాట పడకుండా ప్రశ్నించి తెలుసుకుంటే జీవితములో స్థిరపడడానికి అవకాశము ఉంటుందన్నారు. విద్యార్థి దవలో అనేక అకర్శినీయమైన వస్తువులపై మమకారము ఉంటుందని కష్టపడే మనసత్వం కలిగి ఉండాలన్నారు. విద్యనభ్యసించే చదువుతో పాటు పరిజ్ఞానము ఎప్పటికప్పుడు అప్డేట చేసుకుంటు విజ్ఞానాని ౖ సెంపొందించుకుంటే సంబందిత విషయాలపై సంపూర్ణ పరిజ్ఞానము ఉంటుందని కలెక్టరు చెప్పారు. గత ఐదారు సంవత్సరాల నుండి గమనిస్తే అబ్బాయిలు వద్దు అమ్మాయిలే జన్మించాలన్న అలోచనలు తల్లిదండ్రులలో ఉందన్నారు. భవిషత్తులో అమ్మగయిలే కావాలన్నా దృక్పదానికి వచ్చే పరిస్థితులు ఉన్నాయన్నారు. అబ్బాయిలతో పాటు అమ్మగయిలను కూడా సమాన దీస్టితో చూసే దోరణి తల్లిదండ్రులలో కలిగి ఉండాలన్నారు. అనుకోని పరిస్థితుల్లో అవాంచనీయ స ంఘటనలు ఎదురైనప్పుడు అమ్మాయిలకు సున్నితమైన నేపుణ్యాలతో పాటు ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు కలిగి ఉండేదిశలో శిక్షణ పొందాలన్నారు. మొబైల వినయోగంతో పాటు పుస్తక పఠనానికి కూడా అదిక ప్రదాన్యత నిచ్చి మానవతా నీతి నైపుణ్యాల విలువలతో కూడిన పుస్తకాలను చదువటము అలవాటె చేసుకోవాలన్నారు.

# పల్లెలు పట్టుకొమ్మలు వాటిని చక్కగా నిలబెట్టడానికే.. పల్లె పండుగ..!



**నంద్యాల, అక్టోబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి**
దేశానికి పల్లె సీమలు పట్టుకొమ్మలు అలాంటి వాటిని వైసిపి నేలకూల్చిందని వాటిని చక్కగా నిలమెట్టడానికే పల్లె పండుగ కార్యక్రమము చేపట్టామని రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. మంగలవారము సాయం త్రము గోస్పాడు మండలంలోని యస్. నాగులవరముగ్రామంలో పల్లె పండుగ కార్యక్రమము నిర్వహించారు. ఇందులో రాష్ట్ర మంత్రి యన్‌యండి ఫరూక్ పాల్గొన్నారు. అక్కడ అయనకు గ్రామస్తులు ఘన స్వాగతము పలికారు. గ్రామ సభలో సూచించిన విదముగా సిసిరోడ్డుకు మంత్రి భూమి పూజ చేశారు. అనంతరము తెలుగు దేశం నాయకులు గోసులనాగేశ్వరరావు స్వగృహములో ఏర్పాటు చేసిన విలేకర్లతో మాట్లాడుతూ దేశానికి పల్లెలు పట్టుకొమ్మలని గత ప్రభుత్వం వాటిని సమూలంగా నేలకు రాల్చిందని వాటిని మా ప్రభుత్వం నిలబెట్టడానిక శ్రమిస్తున్నామని అందులో బాగంగనే ఈ పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం వల్ల ప్రతి ఒక్క గ్రామం అబివృద్ధికి దోహదపడుతుందన్నారు. ముఖ్యమంత్రి ముందుచూపు కలిగిన నాయకుడని అయన తలపెట్టె ప్రతి కార్యక్రమము ప్రజలకు ఉపయోగపడే విదముగా ఉంటుందని మంత్రి చెప్పారు. నేడు గ్రామాలు అబివృద్ది చేందేందుకుపల్లె పండుగ కార్యక్రమము ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. గ్రామస్థాయి ప్రజలు పల్లె పండుగ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలి రావడము జరుగుతుందని చెప్పారు. అలాగే నెల్లూరు జిఒల్లా ఇంచార్జి మంత్రిగా బాద్యతలు అప్పజేప్పిన ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు., ఈ కార్యక్రమంలో టిడిపి కార్యదర్శి గురప్ప, టిడిపి నీగయకులు కల్వటాల సుదాకరు, వారనరసింహారెడ్డి తెలుగు దేశం మాజీలీగల్ సెల అద్యక్షులు నందము బాబురావు, చోబోలు ఇలియాస్, గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు కల్లుకుంట గ్రామాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

**- బాధితురాలు గోవిందమ్మను పరామర్శించి న్యాయం చేస్తామని హామీ - దళిత సంఘాలు ర్యాలీ-ఉద్రిక్తత**



**పెద్దకడుబూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త**
దళిత యువకుడు బిసి అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని దీనిని జీర్ణించుకోలేక బిసి కులస్తులు యువకుడి తల్లి గోవిందమ్మను ఇంటి వద్ద నుండి ఈడ్చుకెళ్లి విద్యుత్ స్థంబానికి కట్టేసి నెలరోజుల క్రితం దారుణంగా దాడి చేశారు. అప్పటి నుండి దళిత, ప్రజాసంఘాల నాయకులు గోవిందమ్మకు న్యాయం చేయాలని ర్యాలీలు, దర్నాలు చేపట్టారు. జిల్లా ఎస్పీ, కలెక్టర్ గ్రామాన్ని సందర్శించి గోవిందమ్మకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాడి కేసులో కొంతమందిని మాత్రమే అరెస్టు చేశారని అసలైన నింధితులను అరెస్టు చేయలేదని ధర్నాలు, నిరాహార దీక్షలు చేపట్టారు. ఎట్టకేలకు మంగళవారం జిల్లా ఎస్పీ బిందు మాధవ్ కల్లుకుంట గ్రామాన్ని సందర్శించి దాడి జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించి దాడికి గల కారణాలను గ్రామస్తులతో అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి బాధితురాలు గోవిందమ్మ ఇంటికి స్వయంగా వెళ్లి ఆమెను పరామర్శించి ఆమె ఆరోగ్యం గురించి ఆరాతీశారు. ధైర్యంగా ఉండాలని దోషులను కఠినంగా శిక్షిస్తామని చట్టం ముందు ఎవ్వరు తప్పించుకోలేరని మీకు న్యాయం చేసేందుకు యంత్రాంగం అంతా పనిచేస్తుందని ఎస్పీ భరోసా ఇచ్చారు. మరోవైపు గోవిందమ్మపై దాడి చేసిన నింధితులు అందరిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించి గోవిందమ్మకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ రాక సందర్భంగా కల్లుకుంట గ్రామంలో దళిత, ప్రజాసంఘాల నాయకులు భారీ ర్యాలీ చేపట్టడంతో కొంతసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. గ్రామానికి వచ్చిన జిల్లా ఎస్పీని కలిసి గోవిందమ్మపై దాడి కేసు నిర్లక్ష్యంపై నినాదాలు చేశారు. స్పందించిన ఎస్పీ బిందు మాధవ్ దళిత, ప్రజాసంఘాల నాయకులతో మాట్లాడి ముందుకెళ్లారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సురేంద్రబాబు, సిఐ మంజునాథ్, ఎస్ఐ నిరంజన్‌రెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇది అభివృద్ధి పండగ..!

**- పంచాయతీ వ్యవస్థను సర్వనాశనం చేశారు**
**- ఎమ్మెల్యే గిత్త జయసూర్య**



**మిడుతూరు, అక్టోబర్15, ప్రభాతవార్త;** అభివృద్ధికి పట్టుకొమ్మలాంటి గ్రామ పంచాయతీ వ్యవస్థను గత ప్రభుత్వం సర్వనాశనం చేసిందని, ఈ పాపమంతా మాజీ సీఎం జగన్ అనుభవించక తప్పదని, టీడీపీ పార్టీ హయాంలో చేపట్టిన పల్లె పండగ కార్యక్రమంతో ఇక పల్లెల్లో అభివృద్ధి పండగని నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మండలకేంద్రమైన మిడుతూరులో రూ.90 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం, చింతపల్లి గ్రామంలో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణాలపై ఎమ్మెల్యే, మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, రెడ్డివారి వెంకటేశ్వరరెడ్డిలు భూమిపూజ చేశారు. అంతకముందు రెండు గ్రామాల్లో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ పార్టీ అదికారంలోకి వచ్చాక ఇది మంచి ప్రభుత్వం అన్న కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించామన్నారు. ఇప్పుడు వారం రోజులపాటు పల్లె పండగ కార్యక్రమ్నాన శ్రీకారం చుట్టామని, దీని ముఖ్య ఉద్దేశం ఏమంటే గతంలో వైకాపా అధికారంలో ఉండి పంచాయతీరాజ వ్యవస్థను అన్నివిధాలా సర్వనాశనం చేసి పల్లెల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండేలా చేసిందన్నారు. పల్లెల్లో అభివృద్ధి కుంటుపడిందనే ఉద్దేశ్యంతో సీఎం నారా చంద్రబాబునాయుడు అపారమైన అనుభవ పాలనతో, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌తో కలిసి గ్రామ పంచాయతీలకు అందాల్సిన నిధులను మంజూరు చేశారన్నారు. గతంలో వైకాపా ప్రభుత్వం పంచాయతీలకు నిధులు మంజూరు చేసి గంటల్లోనే తిరిగి కాజేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి చిరునామా సీఎం చంద్రబాబు నాయుడు అనేది అందరికీ తెలుసునని, పరిపాలన విధానం కూడా అదేవిధంగా కొనసాగుతుందని ఎమ్మెల్యే అన్నారు. నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రమ్మణ్యం, ఎస్ఐ ఓబులేష్ తమ సిబ్బందితో బందోబస్తు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, వంగాల శివరామిరెడ్డి, మాజీ సర్పంచ్ రెడ్డివారి వెంకటేశ్వరరెడ్డి, చెరకు చెర్ల రఘురామయ్య, గుండం సర్వోత్తమరెడ్డి, సుధాకర్‌రెడ్డి, స్వామిరెడ్డి, ఇద్దరిస్, మనోహర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, రంగస్వామి, వివిధశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలకు ఇంచార్జి మంత్రులను నియమించిన సియం

**: అన్నమయ్య జిల్లా, బిసి, నెల్లూరుకు యన్‌యండిఫరూక్**
**: నంద్యాలకు అర్థిక మంత్రి పయావులకేశవ**

**నంద్యాల, అక్టోబరు 15, ప్రభాతలవార్తప్రతినిధి**





రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచం ద్రబాబునాయుడు 26 జిల్లాకు ఇంచార్జి మంత్రులను నియమించారు ఈమేరకు మంగళవారము ఉత్తర్వులు జారీ చేశారు. నంద్యాల జిల్లా అర్థిక మంత్రి పయావుల కేశవను నియిమిస్తూ ఉత్తర్వు జారీ చేయగా ఇర్కడున్న రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి అన్నమయ్య జిల్లాకు ఇంచార్జిగా నియమించారు అలాగే యన్‌యండి ఫరూక్‌ను నెల్లూరు జిల్లాగా ఇంచార్జిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు జిల్లా వారిగా ఇంచార్జి మంత్రులు పార్వతీపురము, మాన్యం కోనసీమకు అచ్చెన్న యుడు విశాఖకు బాలవీరాంజనేయులు, అల్లూరి జిల్లా కోల్లు రవీంద్ర, కాకినాడకు నారాయణ, కర్నూలకు తూగో నిమ్మలరామానాయుడు, పల్నాడుకు. పగో రవికుమారు, యన్‌టిఅర్ జిల్లాకు సత్యకుమారు, కృష్ణాకు వాసశెట్టి సుబాష్, గుంటూరుకు కందుల దుర్గేష్, బాపట్లకు పార్థ సారథి, ప్రకాశంకు అనంరామనారాయణరెడ్డి, నెల్లూకు యన్ యండి ఫరూక్, నంద్యాలకు పయ్యావులకేశవ, అనంతపురముకు టిజిభరత్, శ్రీపసత్యసాయి, తిరుపతికి అవగిని సత్యప్రసాద్, కడపకు సవిత, అన్నమయ్య జిల్లా రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి ఏలూరుకు నాదెండ్ల మనోహరు చిత్తూరు రాంప్రసాదురెడ్డిలను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు.

## పెద్దమరివీడులో పల్లెపండుగ కార్యక్రమాలు



**గోనెగండ్ల అక్టోబరు 15 ప్రభాతవార్త** మండల పరిధిలోని పెద్దమరివీడు గ్రామంలో మంగళవారం పల్లె పండుగ కార్యక్రమం కింద గ్రామం లోని వీదులలో సీసీ రోడ్డు, డ్రైనేజి పనులకు అధికారులు, టీడీపీ నాయకులు భూమిపూజ కార్యక్రమం చేపట్టారు. ఈస ందర్భంగా ఎంపీడీవో మణిమంజరి, పీఆర్ ఏఈ శివశంకర్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద రూ.15 లక్షలతో సీసీరోడ్డుకు పనులు ప్రారంభించారని తెలిపారు. బస్సులు, ఆటోల రాకపోకలకు ఇబ్బంది లేకు ండా ఉంటుందని వారు అన్నారు. టీడీపీ నాయకులు నాగరాజు, అబ్దుల్, మలేష్, ప్రభుదాస్‌లు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పల్లెనిద్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఇచ్చిన హామీని ఆయన నిలబెట్టుకున్నారని తెలిపారు. పెద్దమరివీడు ప్రజలు బీవీకి కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ నాయకులు రాముడు. హనుమన్న, యేసేపు, శ్రీరాములు, ఉపాధిహామీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం దేశానికే ఆదర్శం

**– స్ఫూర్తిదాయకం అబ్దుల్ కలాం జీవితం – ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు**



**బనగానపల్లె, అక్టోబర్15, ప్రభాతవార్త:** గొప్ప శాస్త్రవేత్త, క్షిపణి పితామహుడు, భారతదేశ కీర్తిప్రతిష్ఠలు ఖండంతారాలకు వ్యాపింపజేసిన మేధావి, మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏ.పి.జె.అబ్దుల్ కలాం దేశానికే ఆదర్శమని, యువతకు స్ఫూర్తిదాయకమని వెలుగు ఏపీఎం అడ్డాకుల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని వెలుగు కార్యాలయం ఎదుట ఉన్న కలాం విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడ్డాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవితం యువతరానికి స్ఫూర్తి అని, సామాన్య కుటుంబం నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన కలాం జీవితం విద్యార్థులకు, నేటి యువతకు ఎంతో ఆదర్శమన్నారు. అపజయాల నుంచి ఎదగడం నేర్చుకున్న భారత రక్షణ రంగం బలోపేతానికి కృషి చేసి క్షిపణి పితామహుడుగా కీర్తించబడ్డారన్నారు. సమాజానికి కలాం చేసిన సేవలను స్ఫూర్తిగా పొంది ప్రతి విద్యార్థి ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, సీసీఎస్, వీవోఏఎస్‌లు, ఎస్ఎస్‌జీఎస్ ద్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణత అభియాన్ కార్యక్రమం ద్వారా మండల అభివృద్ధి

**– ఎంపిడివో విజయ లలిత**

**హోళగుంద, అక్టోబర్15, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా జూలై 4వ తేది నుంచి సెప్టెంబర్ 30వ తేది వరకు మూడు నెలలుగా జరిగిన విద్య, వైద్య, ఐసీడీఎస్, వ్యవసాయంలో భాగంగా నీతి అయోగ్ కార్యక్రమం సంపూర్ణత అభియాన్ కార్యక్రమం ద్వారా చేసిన పనుల్లో ప్రశంస పత్రాలు అలాగే ముగింపు కార్యక్రమం మండల కేంద్రమైన హోళగుందలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో విజయ లలిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్పరేషనల్ బ్లాక్ రవిశంకర్ ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ ప్రశంసా పత్రాల్లో ఎంపిడివో విజయలలిత అలాగే ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివరాణి, మండల వ్యవసాయాధికారి ఆనంద్ లోకదల్, పిహెచ్‌డి డాక్టర్ బిందుమాధవి, ఏఎన్ఎం ఈరమ్మ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆఫీసర్ ఎల్లార్తి నీరజాలకు ప్రశంసాపత్రాలను ఎంపిడివో సమావేశహాల్ నందు అందజేశారు. ఈ సమావేశంలో ఎంపిడివో మాట్లాడుతూ సంపూర్ణ అభియాన్ కార్యక్రమం ద్వారా మండలంతోపాటు గ్రామాల్లో అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. నీతి అయోగ్ ఆకాంక్షల ప్రాంతంగా గుర్తిస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా జరిగిన సంపూర్ణ అభియాన్ కార్యక్రమం ద్వారా విద్య, వైద్య, పోషణ, వ్యవసాయ, ఆర్థిక రంగాల్లో సాధించిన లక్ష్యాలను వారు వివరించారు. వ్యవసాయశాఖ ద్వారా రైతులకు భూసార పరీక్షలు, ప్రాధాన్యత, ఆధునిక వ్యవసాయ, సేంద్రియ వ్యవసాయ అవగాహన అలాగే ఐసీడీఎస్ ద్వారా గర్భిణిలకు పూర్తిస్థాయి వైద్య సేవలు, పిల్లల పోషకాహారం వల్ల ప్రయోజనాలు తెలిశాయన్నారు. ఇలాంటి కార్యక్రమం దేశంలో చేపడుతుంటే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న సమస్యలను వెలికితీయవచ్చని ఆ సమస్యలను పరిష్కరించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వో, ఫ్రంట్‌లైన్ కార్మికులకు శాలువకప్పి అభినందించారు.

## తాగునీటి బోరు విద్యుత్ బోర్డులను కల్చివేసిన దుండగులు

**గోనెగండ్ల అక్టోబరు 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గంజహళ్ళి గ్రామానికి తాగునీటిని సరఫర చేసే మూడు తాగునీటి బోర్ల విద్యుత్ బోర్డులను గుర్తు తెలియని దుండగులు ఆదివారం తెల్లవారుజామున కాల్చివేశారు. దీంతో గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సర్పంచ్ రాముడు మాట్లాడుతూ గ్రామానికి తాగునీటి బోర్లకు విద్యుత్ సరఫరా చేసే మూడు బోర్డలను స్టాటర్ కాయిల్స్, ఇతర సామాగ్రిని గుర్తు తెలియని వ్యక్తులు కల్చి వేశారని వారు తెలిపారు. రెండు రోజుల్లో కొత్త బోర్డులను ఏర్పాటు చేస్తామని గ్రామానికి తాగునీటి సమస్య రాకుండా చూసుకుంటామని వారు తెలిపారు.

## ప్రాతకోటలో ఆంజనేయస్వామికి రూ.55వేల వెండికిరీటం అందజేసిన దాతలు

**పగిడ్యాల, అక్టోబరు 15, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో వెలసిని శ్రీఆంజనేయస్వామికి రూ.55,0000లు విలువచేసే వెండి కిరీటాన్ని దాతలు కురువ గంటె శివమల్లయ్య కుమారులు గంటె మల్లికార్జున గంటె సుధాకర్‌లు మంగళవారం పూజారి జగదీశ్వరయ్యకు అందజేశారు. పూజారి జగదీశ్వరయ్య శ్రీఆంజనేయస్వామికి వెండికిరీటం ధరింపజేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో కురువ గంటె శివమల్లయ్య, కుమారులు గంటె మల్లికార్జున, గంటె సుధార్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ రాష్ట్రపతి భారతరత్న ఎపిజె.అబ్దుల్‌కలాం జయంతి

**: నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలి : ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్**



**ఆత్మకూరు, అక్టోబర్15, ప్రభాతవార్త** దేశ గొప్పతనాన్ని కాపాడుతూ ప్రపంచ దేశాలకు చాటిచెప్పే విదంగా ఉన్నత స్థానంలో నిలచి నేటి యువతరానికి ఆదర్శంగా నిలచిన దేశ భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె.అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలను మంగళవారం పట్టణంలోని జగద్గురు మఠంలో డాక్టర్ ఎపిజె.అబ్దుల్‌కలాం స్మారక సమితి కన్వీనర్ జవహర్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. పారిశుధ్య కార్మిక మహిళలకు, అమలాపురం చెంచు గిరిజన మహిళలకు చీరలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ రామాంజి నాయక్ మాట్లాడుతూ బాలలకు స్ఫూర్తిగా యువతకు చైతన్య దీప్తిగా శాస్త్రవేత్తకు మిసైల్ మ్యాన్‌గా, నేతలకు ఆదర్శంగా నిలిచారని, కలాం జీవితంను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఎదగాలని అన్నారు. అనంతరం విద్యాశాఖ అధికారి సురేష్‌కుమార్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రముఖ సామాజివేత్త ఆకుల సలాంబాష వెంకటాపురం గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని నిరుపేద పదోతరగతి విద్యార్థిని అమృతకు రూ.10వేలు బహుకరించారు. సేవా దృక్పథం కలిగిన వెంకటసుబ్బయ్యఆచారి, రాంప్రసాద్, సలాంబాష, రుక్మిణి, యుగందర్, మక్బుల్‌బాష, అల్తాఫ్‌హుసేన్, ప్రభాకర్‌లను శాలువ, మెమెంటోతో సన్మానించడం జరిగింది. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వ్యాసరచన విద్యార్థు లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు నరసింహనాయక్, అబ్దుల్‌కలాం స్మారక సమితి నాయకులు శీలంశేషు, వాసుదేవరెడ్డి, రియాజ్, పిడి దేవానంద్, పారిశుద్ధ్య కార్మిక మహిళలు, చెంచు గిరిజన మహిళలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి, యువతకు ఆదర్శం ఏపిజె.అబ్దుల్ కలాం

**ఆత్మకూరు, అక్టోబర్15, ప్రభాతవార్త:** భారతదేశ కీర్తి ప్రతిష్టలు ఖండాంతరాలకు వ్యాపింపజేసిన మేధావి, మాజీ రాష్ట్రపతి భారతరత్న, డాక్టర్ ఏపిజె.అబ్దుల్‌కలాం దేశానికి ఆదర్శమని దివంగత సర్పంచ్ జిలాని తనయుడు రైతు సంఘం నాయకులు మోమిన్ మునీర్‌బాష, కృషి పండ్ల తోటల అధ్యక్షుడు బైరాపురం మహెబుబ్‌బాషాలు అన్నారు. మంగళవారం పట్టణంలోని నంద్యాల టర్నింగ్ కృషి పండ్ల తోటల రైతు సేవా సొసైటి కార్యాలయంలో భారతరత్న డాక్టర్ ఏపిజె. అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు ముర్తుజాబేగ్, టైగర్‌బాబు, లింగమూర్తి, ఎస్సీ నాయకుడు సముద్రాల శిఖామణి, ముసలమడుగు నబిసాహెబ్, ఎన్ఎస్ అసదుల్లా, ముసలమడుగు రసూల్, బైరాపురం రహం, మోమిన్ జబ్బార్, మోమిన్ నజముద్దిన్, ముర్తుజా, అన్వర్, నశం షఫివుల్లా, వరప్రసాద్, మహ్మద్‌హుసేన్, అల్లాబకాష్, సుబ్బరాయుడు, శివ, అక్బరుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ నీటి వాడకంతో సాలువరి సాగుతో అధిక దిగుబడులు

**నంద్యాల టెక్కె, 15 అక్టోబర్, ప్రభాతవార్త:**

తక్కువ నీటి వాడకంతో సాలువరి సాగుతో అధిక దిగుబడులు పొందవచ్చని నంద్యాల మండల వ్యవసాయ అధికారి ఇ.ప్రసాదరావు పేర్కొన్నారు. నంద్యాల మండల పరిధిలోని చాపిరేవుల, పాండురంగాపురం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ ప్రసాదరావు వరిలో సమగ్ర పోషకాల యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు వివరించారు. అనంతరం ఏఓ మాట్లాడుతూ ప్రతి రైతు 3సంవత్సరాలకొకసారి తమ పొలాలలో భూసార పరీక్షలు చేయించుకుని మట్టి పరీక్ష ఆధారిత ఎరువులను వాడుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ మణిమోహన్‌రెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది శ్రీనివాసులు, మమత, రైతులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**కొత్తపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్తః** అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వనరుల కేంద్రం, వ్యవసాయ అధికారి హేమలత రైతులకు సూచించారు. వారు మంగళవారం మండల కేంద్రం కొత్తపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కె మహేష్ అధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాటా ్లడుతూ రానున్న మూడు రోజులు వర్షసూచనలు ఉండడంతో రైతులు పంట కోత వాయిదా వేసుకోవాలన్నారు. కలాల్లో అరబోసిన మొక్కజొన్న పంటను సురక్షితమైన ప్రాంతాలకు తరలించుకోవాలన్నారు. కలాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షానికి ధాన్యం తడిస్తే వెంటనే ఉప్పుద్రావణాన్ని పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. పంట నమోదులో తప్పులుంటే రైతు సేవాకేంద్రంలో సంప్రదించి ఈనెల 16 లోపు సరిచేసుకోవాలన్నారు. అనంతరం ఉద్యానశాఖ అధికారి చందన మాట్లాడుతూ ఉద్యాన పంటల్లో తీసుకోవాల్సి న జాగ్రత్తలను ఉద్యానసాగులో ఉన్న రాయితీల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పట్టుపరిశ్రమ శాఖ అధికారి లింగమూర్తి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బాషా, రైతు సేవా కేంద్ర సిబ్బంది చరణ్, రైతులు పాల్గొన్నారు.

## చిరువ్యాపారులకు హ్యాకథాన్ అందుబాటులోకి

**కర్నూలు విద్య, అక్టోబర్ 15, ప్రభాతవార్తః** చిరువ్యాపారులకు హ్యాకథాన్ అందుబాటులోకి తెచ్చినట్లు ఆమెజాన్ ఇండియా సెల్లింగ్ పార్టనర్ సర్వీసెస్ డైరెక్టర్ అమిత్ నందా తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకామర్స్ పరిశ్రమ వేగంగా అబివృద్ధి చెందుతుందని తద్వారా చిన్నవ్యాపారాల అవసరాలు కూడ డిజిటలైజ్ అమలుతోపాటు విస్తరించాలని చూస్తున్నాయన్నారు. వ్యాపార వేత్తలకు వారి ప్రత్యేక సవాళ్ళను పరిష్కరించేవిధంగా రూపొందించిన పరిష్కారాలను అందించడానికి మేం నిరంతరం అవిష్కరణలు చేయడం చాల కీలకం. ఆమెజాన్ సంభవ్ హ్యాకథాన్ దేశమంతటా అవిష్కరణ వ్యవస్థాపకతను పెంపొందిస్తు వికసిత్ భారత్ యొక్క ప్రధాన మంత్రి దార్శనికతకు అనుగుణంగా ఉందని చెప్పారు. చిన్న వ్యాపార యజమానులకు సరైన సాధనాలు మద్దతును అందించడం ద్వారా 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు భారతదేశం యొక్క ప్రయాణానికి తోడ్పడుతుండగా వారు అభివృద్ధి చెందడంలోసహాయ పడడానికి మేం కట్టుబడి ఉన్నామని అమిత్ నందా అన్నారు. హ్యాకథాన్‌కు ఈనెల 14న ధరఖాస్తులు తెరవబడ్డాయని నవంబర్ 14న ఐడియా సమర్పణకు తుది గడువు, నవంబర్ 18 షార్టు లిస్టుచేసిన ఆలోచనల ప్రకటన చెయబడుతుందన్నారు. నవంబర్ 24న క్రోటోటైపు సమర్పణ, డిసెంబర్ 5, 6 వర్చువల్ డెమో డేస్ జరుగుతాయని చెప్పారు డిసెంబర్ 10న ఆమెజాన్ సంభవ్ 2024లో విజేత ప్రకటన జరగనుంది.

## ప్రజా సమస్యల పరిష్కారంకోసం పోరాటం చేయడమే సిపిఎం లక్ష్యం

**– సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్**

**పగిడ్యాల, అక్టోబరు 15, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కార ం కోసం పోరాటాలు చేయడమే సిపిఎం లక్ష్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలకేంద్రమైన పగిడ్యాల మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సిపిఎం మండల మొదటి మహాసభ జరిగింది. ముందుగా జెండాను జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్ అవిష్కరించారు. జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగేశ్వరావు మాట్లాడుతూరైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం కనీసం మద్దతు ధర కల్పించాలనీ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి బ్యాంకు రుణాలు రద్దు చేసి ప్రభుత్వం రాయితీలు అందించాలన్నారు. ఉచిత ఇసుకను వెంటనే అమలు చేయాలనీ, నిత్యావసర సరుకుల ధరలు అదుపుచేయడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. కార్పోరేట్ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం రైతులు, దళిత, బలహీన వర్గాల ప్రజల జీవితాలతోచెలగాటం అడుతూ హక్కులను హరిస్తున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. మండలంలోని కెసికెనాల్ కింద రెండు కార్లపంటలకు సాగునీరు అందించాలనీ మత్స్యకార్మికులకు గుర్తింపు కార్డులు వలలు సైకిల్ ఇవ్వాలనీ సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగేశ్వరావు అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో స్మశానవాటికల సమస్యలనుపరిష్కారం కోసం పనిచేయాలనీ తీర్మాణంచేయడం జరిగింది. అనంతరం మండల కన్వీనర్ పి.పక్కీర్‌సాహబ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు త్యాగరాజు, తిక్కస్వామి, గంధం ఉశేనమ్మ, మధులత, పద్మావతి, మద్దమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 17న సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ జయంతి వేడుకలు

**నంద్యాల టెక్కె, 15 అక్టోబర్, ప్రభాతవార్త:** అలీఘడ్ ముస్లిం విశ్వవిద్యాలయం వ్యవస్థాపకులు సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ జయంతి వేడుకలు ఈనెల 17న నిర్వహిస్తున్నట్లు మజ్లిస్ ఉల్ ఉల్మావ అయమ్మ కమిటీ నంద్యాల జిల్లా అధ్యక్షులు హాఫీజ్ అంజాద్‌బాషా సిద్ధిఖీ తెలిపారు. సర్ అహ్మద్‌ఖాన్ జయంతిని పురస్కరించుకుని ఆయన జీవిత చరిత్రపై మంగళవారం వ్యాసరచన పోటీలు మంగళవారం నంద్యాల మున్సిపల్ బాలికల ఉర్దూ పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా సిద్ధిఖీ మాట్లాడుతూ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు 17వ తేది గురువారం మంత్రి ఎన్ఎండీ.ఫరూక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలతోపాటు, పతకాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. నిర్వాహకులు అబ్దుల్ అజీజ్, అంజాద్ షరీఫ్‌లు మాట్లాడుతూ 17వ తేది గురువారం ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఉన్న అంజుమన్ షాధిఖానాలో ఉదయం 10గంటలకు సర్ సయ్యద్ డే పేరుతో కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈకార్యక్రమంలో ఉర్దూ కవులు, రచయితలు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉర్దూ భాషా ప్రియులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## గువ్వలకుంట్లలో పల్లెపండుగ పంచాయితీ వారోత్సవాలు

**కొత్తపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్తః** కొత్తపల్లి మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో సర్పంచ్ మశమ్మ ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిచారు. మంగళవారం గువ్వలకుంట్ల గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. సుమారు రూ.39 లక్షల వ్యయంతో అయా కాలనీలకు సిసి రోడ్లు నిర్మాణాలు త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. ఈకార క్రమంలో జడ్పీటిసి సభ్యులు సోముల సుధాకర్‌రెడ్డి, ఏపీఎం రమణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మద్దిలేటి, పంచాయితీకార్యదర్శి చాందిని, టిడిపి నాయకులు, మాజీ మండల ఉపాధ్యక్షులు పోత సహదేవుడు, శివ జానకిరాముడు, నారాయణ, ఏసేపు, సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరు అప్పలాపురం గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం




**బనగానపల్లె, అక్టోబర్15, ప్రభాతవార్త:** మండలంలోని టంగుటూరు, అప్పలాపురం గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్ర మంలో భాగంగా ఎంపిడివో బి.వి.రమణ ఆధ్వర్యంలో టంగుటూరు, అప్పలాపురం గ్రామాల్లో అధికారులు, నాయకులతో కలిసి నూతన సీసీ రోడ్లకు భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో బి.వి.రమణ మాట్లాడుతూ టంగుటూరు గ్రామంలో రూ.30లక్షలతో చేపట్టబోయే సీసీ రోడ్లకు, అప్పలాపురం గ్రామంలో ఎసీ ్స కాలనీలో సీసీరోడ్లు, వడ్డెపేటలో డ్రైనేజీకి రూ.20లక్షలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు భూమి పూజ చేశామన్నారు. ఈ కార్య క్రమం ద్వారా సీసీ రోడ్ల నిర్మాణానికి, గ్రామాల అభివృది ్ధకి, గ్రామ ప్రజల మధ్య పరస్పర సంబంధాలను పెంపొందించడానికి, గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపరిచి ఉపాధి హామీ నిధులతో కార్యక్రమం ద్వారా గ్రామాల్లో కొంతమేర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. దీని వల్ల గ్రామాల్లో నీటి రవాణా, వ్యవసాయం వంటి రంగాల్లో మెరుగుదల ఉంటుందని తద్వారా గ్రామీణాభివృద్ధికి అవకాశం ఉందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా గ్రామాల్లో ఆర్థికాభివృద్ధికి అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో అభివృద్దే ధ్యేయ్యంగా ప్రభుత్వం పల్లెపండుగ కార్యక్రమం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, ఎన్.రంగస్వామిరెడ్డి, మద్దిలేటిరెడ్డి, ధనుంజయరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రాంమోహన్‌రెడ్డి, సర్పంచ్ సూర్యనాగమద్దిలేటి, పంచాయతీరాజ్ ఏఈ రమణ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ఏపీవో రేష్మా, ఎన్ఆర్ఈజీఎస్ ఈసీ మగ్బుల్, పంచాయతీ సెక్రటరీ శివశంకర్ నాయక్, సచివాలయ సిబ్బంది, అప్పలాపురం టీడీపీ నాయకులు దాదు లక్ష్మిరెడ్డి, దాదు రామాంజనేయరెడ్డి, సుధాకర్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీ లక్ష్మినారాయణ, సర్పంచ్ పొందుగల హరీష్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేతుల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**బనగానపల్లె, అక్టోబర్15, ప్రభాతవార్త:** చేతుల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామని వెలుగు ఏపీఎం అడ్డాకుల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా వెలుగు కార్యాలయంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ద్వాక్రా మహిళ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ పల్లె పండుగ వారోత్సవాల్లో కూడా డీఆర్‌డీఏ, వెలుగు సిబ్బంది, సీసీఎస్, వీవోఏఎస్, ఎస్ఎస్‌జీఎస్ ద్వాక్రా మహిళలు చురుగ్గా పాల్గొంటున్నారన్నారు. అలాగే పండ్లాపురం, కైప గ్రామాల నుంచి వచ్చిన మూడు ఎస్ఎస్‌జీఎస్ సంఘాలకు రూ.42లక్షలు నిధులు మంజూరు కావడంతో లబ్దిదారులకు వివిధ రకాల సుస్థిరమైన జీవనోపాధులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఆర్థికంగా మహిళలు ఎదగాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, ద్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మదనంతపురంలో పల్లెపండుగ కార్యక్రమం



**కొలిమిగుండ్ల, అక్టోబర్15, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని మదనంతపురం గ్రామంలో పల్లెపండుగ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి నంద్యాల ప్రసాద్, అంబటి జయలక్ష్మిరెడ్డి, వివేకానందారెడ్డి, పంచాయతీ ఏఈ మరియు సచివాలయ ఉద్యోగులు కలిసి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని పలువురు టీడీపీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకుడు కొండారెడ్డి, మల్లేశ్వరరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అదృశ్యమైన వ్యక్తి శవం లభ్యం



**జూపాడుబంగ్లా, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** పగిడ్యాల మండలం బీరవోలు గ్రామానికి చెందిన పూర్ణకంటి రవికుమార్(24) ఈ నెల 12 న రాత్రి భోజనం చేసిన అనంతరం ఇంట్లో నుంచి వెళ్ళిపోయిన వ్యక్తి 14వ తేదీ జూపాడుబంగ్లా మండలం తరిగోపుల గ్రామ శివారు కేసి కెనాల్ యందు శవమై కనపించాడని జూపాడుబంగా ఎస్సై లక్ష్మినారాయణ తెలిపారు. రవికుమార్ మృతికి కారణాలు విచారిస్తున్నామని, మృతుని తల్లి పూర్ణకంటి మరియమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నామని ఎస్సై తెలిపారు

## ఘనంగా అబ్దుల్ కలాం జయంత్రి వేడుకలు

**చాగలమర్రి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం మాజీ రాష్ట్రపతి మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి హెచ్.ఎం. కోటయ్య ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం పలువురు అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సస్యరక్షణతో అధిక దిగుబడులు

**చాగలమర్రి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** సస్యరక్షణతో అధిక దిగుబడులు సాధించ వచ్చని మండల వ్యవసాయశాఖ అధికారి రంగనేతాజి తెలిపారు. మంగళవారం మండలంలోని వేలంపాడు, పెద్దబోధన గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతు ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అధిక వర్షాల వలన వివిధ పంటలలో తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి వివరించారు. వర్షం ఎక్కువ అయితే పొలాలలో నీరు నిలబడకుండా బయటికి పంపాలని, పైపాటి ఎరువులు ప్రస్తుతం వేయకూడదని, అవసరం అయితే వర్షం తగ్గిన తరువాత ఎరువులు వేయాలని, పత్తి తీతలు చివరి దశలో ఉన్నాయి కాబట్టి ఈ చివరి తీత పూర్తి చేసుకొని పత్తి తడవకుండా చూడాలని ఏవో తెలిపారు. దీలైనంత వరకు పప్పు శనగ పంటను అక్టోబర్ 15 తరువాత విత్తుకుంటే మంచిదన్నారు. కంది ప్రస్తుతం మొగ్గ నుండి పూత దశలో ఉంది కాబట్టి వర్షాలు ఎక్కువై ఎక్కడైనా పొలాల్లో నీరు నిలబడితే పొలం గట్లను తెంచి నీటిని బయటికి పంపాలని, లేక పోతే వేరు కుళ్ళు, ఎండ తెగులు ఆశించే అవకాశం ఉంటుందన్నారు. తడిచిన మొక్కజొన్న ఉన్న రైతులు సంభంధిత రైతు సేవా కేంద్రాలలో తెలియపరచాలని వారి వివరాలలు ప్రభుత్వానికి నివేదిక పంపుతామని ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగం

**– ఏవో ఆనంద్ లోకదల్**



**హోళగుంద, అక్టోబర్15, ప్రభాతవార్త:** పొలం పిలుస్తుంది కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగమని మండల వ్యవసాయాధికారి ఆనంద్ లోకదల్ అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పెద్ద గోనెహాల్, ఇంగల్‌దహాల్ గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం రైతులతో కలిసి చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా నానో యూరియా, నానో డీఏపీ యొక్క ప్రాముఖ్యతను గురించి రైతులకు వివరించారు. ఈనెల 16, 17 తేదిల్లో భారీ వర్షం కురుస్తుందని సమాచారం ఉందని రైతులు తమ తమ పొలాల్లో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సాయిల్ హెల్త్ కార్డు యొక్క ప్రాముఖ్యతను గురించి రైతులకు వివరించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కలుగుతుందని ఇలాంటి కార్యక్రమం చేపట్టడం ద్వారా అవగాహనలేని రైతులకు ఎంతో ఉపయోగమని ఆయన తెలిపారు. అనంతరం రైతుల పొలాల్లోకి వెళ్లి పొలంలో ఉన్న సమస్యల పై రైతులతో చర్చించి రైతులకు ఉపయోగపడే మందులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో విరూపాక్షి, ఎంపీఈఎస్‌వోలు యూసుఫ్, నరసింహులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం లోపిస్తే చర్యలు



**చాగలమర్రి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** గ్రామాల్లో పారిశుధ్యం లోపిస్తే చర్యలు తప్పవని ఎం.పి.డి.ఓ.మంజులవాణి హెచ్చరించారు. మంగళవారం మండలంలోని గొడెగనూరు గ్రామను సందర్శించి పారిశుధ్యంపై అసహానం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సమీపంలో మురికి నీటిలో మంచి నీటి కొళాయి ఉండటంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మురికి నీటి నుంచి కొళాయిని తొలగించి మరో చోటా పునరుద్దరించాలని పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్‌ను ఆదేశించారు. అలాగే మంచి నీటి ట్యాంక్‌ను పరిశీలించిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అలాగే ప్రజలు నీటిని వృధాగా రోడ్లపైకి వేయరాదని ఎం.పి.డి.ఓ. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ తాహీర్‌హుసేన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికే పల్లె పండుగ



**చాగలమర్రి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** గ్రామాలను అధభివృద్ధి బాట పట్టించడానికే పల్లె పండుగ నిర్వహిస్తున్నట్లుగా ఎం.పి.డి.ఓ.మంజులవాణి తెలిపారు. మంగళవారం మండలంలోని శెట్టివీడు, గొడెగనూరు, కొత్తపల్లి, వనిపెంట గ్రామాల్లో రూ.49 లక్షల ఉపాధి నిధులతో చేపట్టనున్న సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులనుసర్పంచ్‌లు లక్ష్మిదేఇ, సంజీవరాయుడు, ఎం.పి.డి.ఓ.లు ప్రారంభించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ తాహీర్‌హుశ్శేన్, పి.ఆర్.ఏ.ఇ.కొండారెడ్డి, ఏపిఓ నిర్మల, టిడిపి నాయకులు నరసింహ్మారెడ్డి, గోపాల్, శేఖర్‌రెడ్డి, సూర్యనారాయణ, ప్రమోద్, ఈశ్వర్‌రెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి, పెద్దపుల్లారెడ్డి, శివారెడ్డి, విక్రం, జున్ను నర్సి రెడ్డి, బాలనరసింహుడు, బాబునాయుడు, పాములేటి, పంచాయితీ కార్యదర్శిలు రాజశేఖర్, ఫిరోజ్, వి.ఆర్.ఓ.లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే కూటమి లక్ష్యం

**– సర్పంచ్ హేసనుల్లా**



**హోళగుంద, అక్టోబర్15, ప్రభాతవార్త:** ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చిన్నహ్యాట గ్రామ సర్పంచ్ హేసనుల్లా, పంచాయతీరాజ్ జేఈవో యమునప్ప, ఎంపిడివోలు అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని చిన్నహ్యాట పంచాయతీ, పెద్దహ్యాట గ్రామంలో ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ ఆదేశాల మేరకు పల్లె పండుగ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీరు, డ్రైనేజీలు, పారిశుద్ధ్య పనులు చేపట్టడమని వారు తెలియజేశారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా మంగళవారం నూతన సీసీ రోడ్డుకు భూమిపూజ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తీర్చాలన్నదే వారి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో భక్తవత్సల్యం, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు చరణ్, రవి, టీడీపీ నాయకులు డి.ఎస్.బాషా, సోమశేఖర్ గౌడ్, రాచయ్య స్వామి, వీరయ్య, డి.కె.వీరేష్, జమ్మన్న, వీరభద్ర, మల్లి, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలోని రైతుల సమస్యలను పరిష్కరించండి



**హోళగుంద, అక్టోబర్15, ప్రభాతవార్త:** మండలంలోని రెవెన్యూ అధికారులు రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎన్డీయే కూటమి నాయకులు వీరన్న గౌడ్, మొయిన్, అబ్దుల్ సుభాన్, జాకీర్, అతాపూర్ రహిమాన్, సలీమ్, అల్తాఫ్‌లు అన్నారు. ఈ సందర్భంగా హోళగుంద నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సతీష్‌ను శాలువలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండలంలో ఉన్న దీర్ఘకాలిక రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని వారు పేర్కొన్నారు. రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని వారు కోరారు. సమస్యాత్మక గ్రామాల్లోని రెవెన్యూ సమస్యలను ఒకటికి రెండు సార్లు ఆలోచించి పనిచేయాలని వారు సూచించారు. రెవెన్యూ కార్యాలయంలో ఆర్ఐ లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆర్ఐని నియమించాలని జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించాలని వారు కోరారు.

## బీరవోలు గ్రామంలో సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ

పగిడ్యాల, అక్టోబరు 15, (ప్రభాతవార్త)



పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా పగిడ్యాల మండలం బీరవోలు గ్రామంలో ప్రాథమిక పాఠశాల సమీపంలో మంగళవారం సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం చేపట్టారు. చాలా కాలంగా రోడ్డు బాగాలేనందున పాఠశాలకు వచ్చే విద్యార్థులు పొలం పనులకు వెళ్లేప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ప్రజల సంక్షేమం దృష్టిలోవుంచుకుని పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేయడంతో ఆకాలనీ వాసులు ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. త్వరితగతిన సిసిరోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ, మండల విస్తరణాధికారి బిఎల్ నాగేంద్రయ్య, ఎపిఒ మద్దిలేటి, మండల విద్యాశాఖాధికారి -2, యర్రం మురళీమోహన్‌రెడ్డి, పగిడ్యాల పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, సంకిరేణిపల్లె పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, టిడిపి మండల నాయకులు బొగ్గుల దామోదర్‌రెడ్డి, పుల్యాల వాసురెడ్డి, విజయ్‌చౌదరి, వార్డు సభ్యుడు వెంకటేశ్వర్లు, పగిడ్యాల మాజీ వార్డు సభ్యుడు బోయ వెంకటేశ్వర్లు (సన్నా) ఉపాధిసిబ్బంది, ఆయాశాఖలకు సంబంధించిన సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్త, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామాలకు మహర్దశ

- టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి



**బూదూరు(మంత్రాలయం),అక్టోబర్ 15,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లెపండుగ కార్యక్రమంతో గ్రామాలకు మహర్దశ ప్రారంభమయ్యిందని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి సోదరుడు రఘునాథ్‌రెడ్డిఅన్నారు.మంగళవారం మండల పరిధిలోని బూదూరు, వి.తిమ్మాపురం,వగరూరు గ్రామాల్లో నిర్వహించిన పల్లెవండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా బూదూరు గ్రామంలో రూ.5 లక్షలతో సిసిరోడ్డు,వి.తిమ్మాపురంలో సిసిరోడ్డు,వగరూరు గ్రామంలో రెండు సిసిరోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలు అభివృద్ధి చెందినప్పుడే దేశంకూడా అభివృద్ధి చెందుతుందన్నారు.కావున రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేసత్తా,సామర్థ్యం సిఎం చంద్రబాబుకు మాత్రమే ఉందన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు మోషే,వగరూరు పవన్‌కుమార్,చావడి వెంకటేష్,లక్ష్మయ్య,లింగప్ప,గోపాల్,పిఆర్ఏఈ మల్లయ్య,ఎంపిడిఓ శోభారాణి,ఈఓఆర్‌డి ప్రభావతి,ఏపిఓ తిమ్మారెడ్డి,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డి-మ్యాక్స్ అంబులెన్స్ అందుబాటులోకి

**కర్నూలు విద్య, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** అత్యధిక నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ప్రత్యేకంగా రూపొందించిన ఇసుజు డి మ్యాక్స్ అంబులెన్స్‌ను వినియోగంలోకి ప్రవేశపెట్టామని తెలపడానికి తనకెంతో సంతోషంగా ఉందని సంస్థ డిప్యూటి మేనేజింగ్ డైరెక్టరు తోరు కిషిమోటో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 బెస్ట్ ఇన్‌క్లాస్ లక్షణాలతో ఏఐఎస్-125 టైప్ సి అంబులెన్స్ నిర్ధేశనాలకు ఆటోమేటివ్ పరిశ్రమలో ఇదోక గేమ్ చేంజర్‌గా తన స్థానాన్ని బలోపేతం చేసుకుంటుందని చెప్పారు. పట్టణ, సెమి అర్బర్, గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత ఉపయోగకరంగా పనిచేస్తుందన్నారు. పట్టణ గ్రామీణ రోడ్లకు తగినట్లుగా ఉండేవిధంగా ఐ గ్రిప్ ప్లాట్‌ఫార్మ్‌పై నిర్మించబడిందని తెలిపారు. హైరైడ్ సస్పెన్షన్ భారీ వినయోగం కోసం తీర్చిదిద్దినట్లు తెలిపారు. చెన్నై ఎక్స్ షోరూం ప్రారంభ ధర రూ.26 లక్షలు అందుబాటులో ఉందని తెలిపారు. మరింత సమాచారం కోసం డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఇసుజు.ఇన్, 18004199188 టోల్ ఫ్రీని సంప్రదించాలని కిషి మోటో సూచించారు.

## అధికారుల సలహాలు,సూచనలు పాటించాలి

**రచ్చుమర్రి(మంత్రాలయం),అక్టోబర్ 15,ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాల రైతులు మండల వ్యవసాయశాఖ అధికారులు తెలియజేసే సలహాలు,సూచనలు తప్పకుండా పాటించాలని మండల వ్యవసాయాధికారి జీరా గణేష్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరా ్షలు పడుతున్నందున రైతులు తాము సాగుచేసిన పంటలను రక్షించుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా పత్తిరైతులు పత్తిని సకాలంలో తీసుకొని ఇంటిలో ఉంచుకోవాలన్నారు. వరా ్షనికి పత్తితడిస్తే పనికిరాకుండా పోతు ందన్నారు.కావున అధికారులు తెలియజేసే సలహాలు.సూచనలు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిఈఓ బసవరాజు,విఏఏ సునిత అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ప్యాపిలిలో ఉచిత కంటి వైద్యశిబిరం

**ప్యాపిలి అక్టోబరు15ప్రభాతవార్త:** ప్యాపిలి గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో బుధవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు కంటి డాక్టరు ఎన్.ప్రసన్న తెలిపారు. కర్నూలు నగరంలోని బళ్ళారి రోడ్డు సర్కిల్‌లో ఉన్న రమేష్ ఐకేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వైద్యశిబిరానికి వచ్చిన వారికి కంటి పరీక్షలను నిర్వహించి అపరేషన్ అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కంటి అపరేషన్లను చేస్తారని వివరించారు. కంటి శుక్లం అపరేషన్ అవసరమైన వారికి కుట్లు, కొత లేకుండ ఫ్యోకో లేజర్ అపరేషన్ చేస్తారని తెలిపారు. అదే విధంగా అపరేషన్ తరువాత నెల రోజుల వరకు సరిపోయే విధంగా మందులను ఇస్తారని వివరించారు. ఉచిత వైద్యశిబిరంలో పరీక్షల అనంతరం అపరేషన్లు అవసరమైన వారిని ఆసుపత్రి వాహనంలో కర్నూలుకు తీసుకుని వెళ్ళుతారని పేర్కొన్నారు. ప్యాపిలిలో నిర్వహించే ఉచిత వైద్యశిబిరం ప్రజలు పాల్గొని కంటి పరీక్షలను చేయించుకోవాలని, పూర్తి వివరాల కసం 94415 22720 నెంబరును సంప్రదించాలని కోరారు.

## ఈ పంట నమోదు తప్పులు సవరణకు చివరి అవకాశం

-ఏవో పవన్ కుమార్

**వెలుగోడు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** మండలంలోని అబ్దులాపురం, గుంతకందాల గ్రామాల్లో పొలం పిలుసు ్తంది కార్యక్రమం ఏవో పవన్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతులు సాగుచేసిన పంట వివరాలు రైతు సేవా కేంద్రంలో ముసాయిదా జాబితా ప్రదర్శించడమైంది. ఈ పంట నందు ఏవైనా తప్పులు సవరణలు చేసుకోవడానికి ఇది చివరి అవకాశమని రైతులకు తెలిపారు. అలాగే రాబోయే రెండు రోజులు అల్పపీడన ప్రభావంతో మండలంలో భారీ వర్షాలు నమోదు అయ్యే అవకాశం ఉందని రైతులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. మొక్కజొన్న పంట కోతదశలో ఉంది.ఈసమయంలో కోతను వర్షాలు తగ్గేవరకు వాయిదా వేయాలన్నారు. పంట కోత జరిగివుంటే వర్షానికి తడవకుండా టార్పాలిన్ పట్టాతో ఎత్తైన ప్రదేశంలో కప్పి ఉంచాలి. లేదా పచ్చి కట్టె నూర్పిడిచేసే యంత్రాల ద్వారా పంట నూర్పిడి చేయాలి. పత్తి పంట కోత దశలో ఉంది కాబ్బట్టి వర్షానికి తడవకుండా పత్తి తీసివేయాలి. అదేవిధంగా పండించిన ఉత్పత్తులను సురక్షితమైన స్థలంలో ఉంచాలి మరియు ఉత్పత్తులను యాంత్రికంగా అరబెట్టాలి. నీరు నిలబడి వున్న పంట పొలాల్లో పొలం నుండి అదనపు నీటిని తీసివేసి మొక్కజొన్న, మినుము, మిరప, కూరగాయలు మరియు పండ్ల మొక్కలను యాంత్రిక మద్దతు చేయడం ద్వారా పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చు. నష్టపోయిన పంటలను వేగంగా కోలుకోవడానికి మరియు నష్టాన్ని తగ్గించుకోవడానికి పైపాటుగా ఎరువులను పిచికారి చేయవలెను. అధిక నీటి నిల్వ ఉండడం వల్ల పంటలు సూక్ష్మపోషక లోపాలను చూపుతాయి. వర్షం అగిన వెంటనే సూపర్ పోషకాలు ఎరువులను పంటలపై పిచికారి చేసుకోవాలని, ఏవో పవన్ తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్‌రెడ్డి, అప్సర్ అలీ పలువురు రైతులు పాల్గొన్నారు.

## నిర్దిష్ట అభ్యాస వైఫల్యాలపై అవగాహన

**పాములపాడు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** నిర్ది ్షష్ట అభ్యాస వైఫల్యాలపై అవగాహన కల్పిస్తున్నట్లు ప్రత్యేక విద్య భవిత కేంద్ర కో-ఆర్డినేటర్లు షంశుద్దిన్, రాంమూర్తిలు అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నిర్థిష్ట అభ్యస వైఫల్యాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర సాంకేతిక విద్య న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 18 వరకు ఉదయం 10.30 గంటల నుండి గంట వరకు అన్‌లైన్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భవిత పాఠశాలలో ఈకార్యక్రమాన్ని చేపట్టనున్నటు ్లు చెప్పారు. ప్రధానంగా చదవాల్సిన వయసులో చదవగలిగేదాని కన్నా తక్కువ చదువేలా చేసే వ్యాధి, పదాలు రాయలేకపోవడం, తొందరగా చదవలేకపోవడం, సంఖ్యలు నేర్చుకోవడం ఇబ ్బందికలుగడం డిస్లేక్సియా వ్యాధి లక్షణమని వివరించారు. ఈవ్యాధి రావడానికి ప్రధాన కారణం జన్యుపరమైన ఇబ్బందులు,మెదడుకు గాయం, పక్షపాతం రావడం వంటివేనని తెలిపారు. పిల ్లల్లో పురోభివృద్ధిని పెంచాలని వెల్లడించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు రవి, సుబ్బనాయక్, విజయ్‌బాబు, రవీంద్రనాథ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ పంటల సాగుతో రైతులకు లాభదాయకం

**కోడుమూరు,అక్టోబర్ 15, ప్రభాతవార్త :** ప్రతి ఏటా పంటల సాగు చేసుకునే రైతులు తప్పని సరిగా మిశ్రమ పంటలతో పాటు అంతర్ పంటలను సాగు చేసుకోవడం ద్వారా వారికి లాభదాయకంగా ఉంటాయని కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ సూచించారు. మంగళవారం మండలంలోని గోరంట్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతర్ పంటల సాగు వల్ల రైతుల సాగు చేసే పంటలకు పకృతి వైపరీత్యాల మూలంగా పంటల నష్ట పోయో పరిస్థితులల్లో అంతర్ పంటల వల్ల రైతులకు వారి నష్టాలల్లో కొంత మేరకైనా వారికి పెట్టు ్బడులను రాబట్టుకునే అవకాశాలు ఏర్పడుతాయన్నారు.గోరంట్ల లో సాగు చేసిన పొగాకు, కంది,పత్తి,మొక్క జొన్న పంటలను పరిశీలించారు. అనంతరం వ్యవసాయ అధికారులు రైతులకు పంటల సాగుపై మెళుకువలు,సమగ్ర సశ్యరక్షణ చర్యలు గూర్చి, పంటలను ఆశించే చీడ పురుగుల నివారణలపై రైతులు వినియోగించాల్సిన పురుగు మందలు వాడకాలను,పంటల దిగుబడులపై వాడాల్సిన ఎరువుల వాడకాలపై రైతులకు వ్యవసాయ అధికారులు తగు సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం కురుస్తున్న వానలకు పంటలు దెబ్బతిన్న కుండా అవసరమైన మెళుకువల గురించి రైతులను చైతన్య వంతులను చేశారు. రబీ సీజన్‌లో సాగు చేసుకునే శనగ,వేరుశనగ పంటలపై రైతులకు అధికారులకు పాటించాల్సిన వ్యవసాయ పద్ధతులను వివరించారు. వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రదీప్,రాజేష్,విఆర్వో పాల్గొన్నారు.

## గడివేముల పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంఅండ్‌హెచ్‌ఓ

**గడివేముల, అక్టోబర్15, ప్రభాతవార్త;**



గడివేముల పీహెచ్‌సీని మంగళవారంనాడు డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ తనిఖీ చేశారు. పీహెచ్‌సీలోని ల్యాబ్ మరియు పలు రికార్డులను పరిశీలించారు. ఎన్‌హెచ్‌ఎం కింద నిర్మాణంలో ఉన్న భవనాన్ని పరిశీలించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు గురించి వ్యాధుల గురించి తెలుసుకుని వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రోగులకు సకాలంలో మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రస్తుత సీజన్‌లో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమల ద్వారా విష జ్వరాలు తదితర రోగాల బారిన ప్రజలు పడే అవకాశం ఉందని, ఆస్పత్రి సిబ్బంది అప్రమత్తంగా అందుబాటులో ఉండి ప్రజలకు సరైన వైద్యం చేయాలని, అదేవిధంగా పీహెచ్‌సీలో మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే డ్రై డే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి జ్వర సంబంధమైన సర్వేలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ, గడివేముల పీహెచ్‌సీ డాక్‌క్రిరణ్‌కుమార్, వైద్య సిబ్బంది రాజ్‌కుమార్, ఉత్తయ్య, ల్యాబ్ టెక్నీషియన్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలి

**నందికొట్కూరు,అక్టోబర్ 15,ప్రభాతవార్త:** నందికొట్కూరు మున్సిపాల్టీ పరిధిలో పట్టణ సమీపంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీ వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు బస్సులు ఆపాలని ఏపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్టీసీ సీనియర్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ సరోజమ్మ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతు జగనన్న కాలనీలో దాదాపు 1500 ల ఇళ్ళు ఉన్నాయని కాని అక్కడ మౌళిక వసతులు కల్పించడం ప్రభుత్వం విఫలమైందని, కాలనీలో ఉన్న ప్రజలు పట్టణంలో కి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆర్టీసీ బస్సులు ఆపక పోవడం వలన ఆటోలకు రూ.50 నుండి 100 వరకు ఖర్చు అవుతున్నాయని కావున ఆర్టీసీ అధికారులు స్పందించి వెంటనే రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేసి మినుమం చార్జీ రూ. 10 లు వసూలు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుల కోసం పైరవీలు

**చిప్పగిరి,అక్టోబరు 15,ప్రభాతవార్త :** ప్రభుత్వం నిన్నటి దినాన మద్యం టెండర్లకు లాటరీల ద్వారా షాపులను కేటాయించడంతో మండల కేంద్రమైన చిప్పగిరిలో బెల్ట్ షాపుల కోసం నాయకుల చుట్టూ మంగళవారం బెల్ట్ షాపు యజమానులు పైరవీలు చేస్తూ ప్రదక్షనలు చేస్తున్నట్లు బహిరంగ సమాచారం. వైన్ షాపు దక్కించుకున్న యజమానుల వద్ద ఆయా గ్రామాల్లో బెల్ట్ షాపులు ఇవ్వాలని ఒత్తిడి చేస్తూ డిపాజిట్లు కడతామని,మండల కేంద్రమైన చిప్పగిరిలో నాయకుల చుట్టూ తిరుగుతూ ఒకరిపై ఒకరు ఒత్తిడిని తీసుకొస్తున్నట్లు షాపు యజమానుల ద్వారా వినికిడి. ప్రభుత్వ నిబందనల మేరకు ప్రభుత్వం లైసెన్స్ గల షాపును మండల కేంద్రంలో అనుమతి ఇవ్వగా ఈషాపు కాదని గ్రామాల్లో ప్రతి గ్రామంలో రెండు,మూడు బెల్ట్ దుకాణాలకు అనధికారికంగా నిర్వహించేందుకు పావులు కదుపుతున్నారు. గ్రామాలలో బెల్ట్‌షాపులను నియంత్రించాల్సిన సంబంధిత అధికారులు బెల్ట్‌షాపులు అనుమతులను తొలగించి బెల్ట్‌షాపులు లేకుండా చేస్తారా..?లేక బెల్ట్ షాపులు మద్యం దుకాణదారులు ప్రతి గ్రామానికి రెండు,మూడు చొప్పున ఇస్తే చూస్తూ ముడుపులు తీసుకుని ఊరికే ఉంటారా..?అన్నది తెలియాలంటే వేచి చూడక తప్పదు..

## మండలంలో పైతట్టు గ్రామాలకు సాగునీరు ఇవ్వాలి

దేవనకొండ,అక్టోబరు 15,ప్రభాతవార్త

హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి మండలంలో పైతట్టు గ్రామాలకు సాగునీరు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్,జిల్లా నాయకులు బి వీరశేఖర్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం కోటకొండ గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామశాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పైభాగాన హంద్రీనీవా నీరు సమృద్ధిగా పారుతున్నా మండలంలోని సగానికి పైగా గ్రామాల్లో నిత్యం కరువు నెలకొంటుందని కరువు పరిష్కారంగా నిర్దేశించబడ్డ హంద్రీనీవాను పాలకులు,ప్రభుత్వాలు సద్వినియోగం చేసుకోవడం లేదన్నారు. రైతు శ్రేయోభిలాషులుగా పాలక పార్టీలు నిరూపించుకోవడానికి మండలంలో సాగునీటి సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే మండలంలోని చెరువులన్నింటికీ హంద్రీనీవా ద్వారా నీరు మళ్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అస్లాంభాష,మహబూబ్ భాషా,కౌలుట్ల,సుభాన్,మినల్లా, అనిల్‌కుమార్,రామాంజనేయులు,మహబూబ్ భాషా,రఫీ,ఉప సర్పంచ్ కౌలుట్ల తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ విజేత సింగరాజనహళ్ళి జట్టు

వగరూరు(మంత్రాలయం),అక్టోబర్ 15,ప్రభాతవార్త: మండల పరిధిలోని వగరూరు గ్రామంలో ఉరుసు మహోత ్సవం సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో సింగరాజనహళ్ళి జట్టు విజేతగా నిలిచింది.వగరూరు జట్టు,సింగరాజనహళ్ళి జట్టు ఫైనల్‌లో తలపడగా సింగరాజనహళ్ళి జట్టు విజయం సాధించింది.విజయం సాధించిన జట్టుకు టిడిపి నాయకులు పవన్‌కుమార్ చేతులమీదుగా రూ.18,000 నగదును అందజేశారు.అదేవిధంగా రన్నర్‌గా నిలిచిన వగరూరు జట్టుకు రూ.12,000 నగదును అందజేశారు.విజేతగా నిలచిన సింగరాజనహళ్ళి జట్టును ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు,లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్2024 పంటనమోదు జాబితా విడుదల..!

- ఈ నెల 18న తుది జాబితా సిద్ధం..: ఏఓ వరప్రసాద్

పెద్దకడుబూరు,అక్టోబరు 15,ప్రభాతవార్త

ఖరీఫ్2024 పంటనమోదు జాబితాను అన్ని రైతు సేవా కేంద్రాల దగ్గర సామాజిక తనికీ కోసం ప్రదర్శించడం జరిగిందని ఈ నెల 18న తుది జాబితా సిద్ధం చేస్తామని మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ మంగళవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆయా గ్రామాలకు చెందిన రైతులు పంట నమోదు జాబితాను పరిశీలించుకుని తమ పంటలు పొరపాటున జాబితాలో నమోదు కాకపోతే మరియు రైతుల పేర్లు,సర్వేనంబర్లు తప్పులు ఉంటే ఎంపిఈఓల వద్దకు వెళ్లి ఈ నెల 18వ తేదీలోపు సరిచేసుకోవాలని అన్నింటిని పరిశీలించి 18న తుదిజాబితా సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికే పల్లె పండగ.. ; ఎంపీడీఓ వరలక్ష్మి

**హాలహర్వి, అక్టోబర్15, ప్రభాతవార్త;**



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పల్లె పండగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని అర్ధగేరి, మెదేహాల్ గ్రామాల్లో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. గ్రామాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుందన్నారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైయినేజీ కాలువలు, తాగునీటి సమస్య పరిష్కారం తదితర అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసే ముందు గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు సమావేశం ఏర్పాటు చేసి గ్రామసభలో అభివృద్ధి పనులపై తీర్మానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్ధగేరి, మెదేహాల్ గ్రామాల సర్పంచులు గురుదాసరెడ్డి, ప్రహ్లాద్, ఇన్‌చార్జి ఈఓపీఆర్‌డీ రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు ఈరన్న, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడితోనే దిగుబడులు సాధ్యం : ఏఓ శివశంకర్

**హాలహర్వి, అక్టోబర్15, ప్రభాతవార్త;** రైతులు ప్రతియేటా పంట మార్పిడి చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఓ శివశంకర్ సూచించారు. మంగళవారం మండలంలోని శిరుగాపురం, చింతకుంట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంటల సాగులో రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వడానికి ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యం క్రమంనిర్వహించడం జరుగుతుందన్నారు. పంటల సాగులో సలహాలు, సూచనలు కోసం రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. ముఖ్యంగా రైతుల పంటల సాగుకు ముందు మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలన్నారు. అంతేగాకుండా రైతులు సాగుచేసిన పంటను తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు. పంటల నమోదు చేసుకున్న రైతులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు ఇంద్రజ, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## బండపల్లి,బేతపల్లి గ్రామాల్లో పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు



దేవనకొండ,అక్టోబరు 15,ప్రభాతవార్త

మండల పరిధిలోని బండపల్లి,బేతపల్లి గ్రామాల్లో పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహించారు. ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్ ్జ వీరభద్రగౌడ్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని బండపల్లి గ్రామ పంచాయతీ నందు సుంకులమ్మ గుడి దగ్గర నుంచి ఎంపియుపి స్కూల్ వరకు సిసిరోడ్డుకు తెదేపా సీనియర్ నాయకులు బంటుపల్లి వెంకటస్వామిగౌడ్,ఎంపిఈఓ గౌరీదేవి,ఈఓపిఆర్ అండ్ ఆర్‌డి సూర్యనారాయణ,ఏపిఓ కృష్ణమూర్తి,పంచాయతీ సెక్రటరీ శివశంకర్‌సింగ్,టిడిపి నాయకులు శ్రీనివాసులుగౌడ్‌లు భూమిపూజ చేశారు. అలాగే బేతపల్లి గ్రామంలో సర్పంచ్ మహేశ్వర్‌రెడ్డి ఆద్వర్యంలో సిసిరోడ్డు పనులకు భూమిపూజ చేపట్టారు. గ్రామాలు అభివృద్ధి చేయడం కోసమే పల్లెపండుగ పంచాయతీ వార్షికోత్స వాలు కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలియజేశారు.

## వృత్తి విద్య శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు పంపిణి



**నందికొట్కూరు,అక్టోబర్ 15,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కొణిదేల ఉన్నత పాఠశాలలో వృత్తి విద్య శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రాధానోపాధ్యాయులు రామచంద్రమూర్తి మంగళవారం సర్టిఫికెట్లను పంపిణి చేశారు. దసరా సెలవుల సంధర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ప్రతిరోజు వివిధ రకాల వృత్తి కోర్సులపై ఒకేషనల్ ట్రైనర్ షాకీరా అవగాహన కల్పించారు. అందులో బాగంగా హెల్త్‌కు సంభధించిన కోర్సులైన నర్సింగ్, ల్యాబ్ టెక్నిషియన్, మెడికల్ స్టోర్స్, వృత్తి విద్య కోర్సులపై శిక్షణ పొందారు. హెచ్.ఎం. మాట్లాడుతు గ్రామీణ విద్యార్థులకు సెలవులు వృదా కాకుండ ఇచ్చిన ఇలాంటి కోర్స్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, రఫి అహ్మద్, శ్రీనివాసరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ స్వామిదాస్ రవికుమార్, ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ద్వారా అభివృద్ది సాధ్యం..

- సిసిరోడ్డు నిర్మాణాలకు భూమిపూజ



**చిప్పగిరి,అక్టోబరు 15,ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ద్వారా అభివృద్ధి సాధ్యమని జిల్లా జడ్‌పిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు ఏరూరు మీనాక్షినాయుడు,టిడిపి సీనియర్ నాయకులు కోనంకి మహేష్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఏరూరు,బంటనహాల్ గ్రామాల్లో సర్పంచ్‌లు, వెంకటలక్ష్మి,సుశీలమ్మల అధ్యక్షతన కూటమి ప్రభుత్వంలో ఉపాధి హామీ నిధులతో ఏరూరుకు రూ.10లక్షల సిసిరోడ్లు,బంటనహాల్‌కు రూ.10లక్షల సిసిరోడ్డు పనులకు భూమిపూజ చేశారు. చిప్పగిరి ఎంపిడిఓ అల్లాబకాష్,ఏపిఓ జుబేర్ అహ్మద్ ఆద్వర్యంలో సిసిరోడ్డుకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్‌పిటిసి సభ్యులు,జిల్లా జడ్‌పిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు మీనాక్షినాయుడు మాట్లాడుతూ ఇంతవరకు ఎన్నడూ జరగని విధంగా కూటమి ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందాలనే దృఢసంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు అభివృద్ధికి నడుంబిగించి ఉపాధి నిధుల ద్వారా సిసిరోడ్డు నిర్మాణానికి నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. త్వరలో ప్రతి గ్రామంలో పనులు ప్రారంభమవుతాయన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా అధికారులు సీజనల్ వ్యాధులకు అనుగుణంగా చర్యలు తీసుకుని ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని కోరారు. అభివృద్ధి చేయడమే సిఎం చంద్రబాబు ధ్యేయమని పేర్కొన్నారు. అక్టోబరు 14 నుండి 20వ తేదీ వరకు ప్రతి గ్రామంలో పల్లెపండుగ కార్యక్రమం ఘనంగా అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు నరసింహులు,టిడిపి సీనియర్ నాయకుడు ఆర్ తిమ్మప్ప,సచివాలయ పంచాయతీ కార్యదర్శి నరేంద్ర,సచివాలయ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేపర్‌బాయ్ నుండి ప్రెసిడెంట్ దాక ఎదిగిన శాస్త్రవేత్త అబ్దుల్ కలాం

:- ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి బంటనహాల్ నాగరాజు

ఆలూరు,అక్టోబరు 15,ప్రభాతవార్త :

పేపర్‌బాయ్ నుండి ప్రెసిడెంట్ దాక ఎదిగిన మహనీయుడు డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం అని ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి బంటనహాల్ నాగరాజు అన్నారు. మండల పరిధిలోని తుంబళబీడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంటనహాల్ నాగరాజు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ రాష్ట్రపతి,శాస్త్రవేత్త ఏపిజే అబ్దుల్ కలాం యావత్ భారతదేశానికి అదర్శప్రాయుడని అన్నారు. పేపర్‌బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు ఆయన జీవన ప్రస్థానం అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన జన్మదినోత్సవాన్ని యూఎన్ఓ అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవంగా ప్రకటించిందన్నారు. అబ్దుల్ కలాంకు భారతదేశ అత్యున్నత పురస్కారం బారతరత్న కూడా వరించిందన్నారు. కలాం ఎప్పుడూ చెప్పే కలలు కనండి..వాటిని సకారం చేసుకోండి అనే సందేశం ప్రతిఒక్కరిలో ఆలోచన రగిలిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు రమణారెడ్డి,నాగరాజు,విజయ్,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## బసలదొడ్డిలో పల్లెపండుగ..

:- పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

**పెద్దకడుబూరు,అక్టోబరు 15,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బసలదొడ్డి, చిన్నతుంబళం, నాగలాపురం గ్రామాల్లో మంగళవారం పల్లెపండుగ పంచాయతీ వారోత్స వాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయా శాఖల అధికారులు,అధికార పార్టీ నాయకులు హాజరయ్యారు. సిసిరోడ్లకు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, టిడిపి ఇంచార్ ్జ రాఘవేంద్రరెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి,మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్నలు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మట్టి రోడ్లు కూడా అద్వాన్నంగా తయారయ్యాయని గత వైసిపి పాలనలో గుంతలకు మట్టి కూడా వేయలేదని విమర్శించారు. సిఎం చంద్రబాబునాయుడు,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి రూ.4,500కోట్లతో 3వేల పనులకు భూమిపూజ చేయడం జరుగుతుందన్నారు. వచ్చే ఐదేళ్లలో గ్రామాలను అని ్న విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. పనుల్లో నాణ్యత లోపించకుండ చూడాలన్నారు. భూమిపూజ చేసిన పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనాథ ,ఎంపిడిఓ జయరాముడు,టిడిపి నాయకులు హనుమయ్య,మల్లీ,వీరేష్‌గౌడ్,డీలర్ నరసింహులు,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.


**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635,
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Black Gram VBN 8 Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 15.10.2024, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website **www.indiaseeds.com.** Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 22.10.2024 till 14.00 hrs. and the date of opening technical bid is 22.10.2024 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

No. 1(23)/Mktg/NSC-HYD/2024-25/
Date: 14.10.2024

Regional Manager
National Seeds Corporation
Secunderabad

# పల్లె పండగ పంచాయతీ వారోత్సవాల్లో పాల్గొన్న.. ఎమ్మెల్యే

- సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ
- త్వరలోనే గడివేములలో బైపాస్ నిర్మాణం
- అలగనూరు రిజర్వాయర్ మరమ్మతు పనులు పూర్తి చేస్తాం
- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



**గడివేముల, అక్టోబర్15, ప్రభాతవార్త;**
పల్లె పండగ కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధి సాధ్య పడుతుందని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మండలకేంద్రమైన గడివేముల, చిందుకూరు గ్రామాల్లో ఎంపీడీఓ వాసుదేవగుప్త, టీడీపీ మండల కన్వీనంర దేశం సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన చేపట్టిన పల్లె పండగ పంచాయతీ వారోత్స వాల కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గడివేములలో రూ.80 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన, భూమిపూజ చేశారు. అనంతరం పల్లె పండగ పంచాయతీ వారోత్స వాల కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఆగస్టు 23వ తేదీన జరిగిన గ్రామసభలలో గ్రామ ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి ఏయే పనులను పూర్తి చేయాలని తీర్మానం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు అక్టోబర్ 14 నుంచి 18వ తేదీ వరకు పల్లె పండగ పంచాయతీ వారోత్స వాల కార్యక్రమాలు చేపడతామన్నారు. ఇందులో భాగంగా గడివేముల మండలవ్యాప్తంగా రూ.2.50 కోట్లతో పలు అభివృద్ధి పనులను చేపడతామన్నారు. గడివేములకు మాత్రమే రూ.60 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే ఎంతో అభివృద్ధి పనులు చేపడతున్నామన్నారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా ప్రజలందరూ గమనించాలన్నారు. గడివేములలో దాదాపు 2.5 కి.మీ. మేర సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. అలాగే గడివేములలో ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని త్వరలోనే చేపడతామన్నారు. మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, అదికారులను పంపించి సర్వే కూడా చేయించారని, త్వరలోనే ప్రతిపాదనలు వస్తాయని హామీ ఇచ్చారు. గడివేముల మండలానికి సంబంధించి గోకులం షెడ్లు 50 మంజూరయ్యాని, ఇంకా కావాలంటే మరిన్ని వచ్చేవిధంగా కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో సర్పంచులు ఉత్స వ విగ్రహాలుగా ఉన్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1452 కోట్లు రూపాయలు మంజూరు చేసి 14వ ఆర్థిక సంఘం కింద నిధులను విడుదల చేసి సర్పంచులకు గౌరవప్రదమైన స్థానం కల్పించడం జరిగిందన్నారు. అలగనూరు రిజర్వాయర్ మరమ్మతు పనులను గురించి సీఎం దృష్టికి, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్తామన్నారు. అలాగే వెలగమాను డ్యాం పీడర్ చానల్ ఏర్పాటు చేస్తే కేసీ కెనాల్ చివరి ఆయకట్టు వరకు నీరు అందజేయడానికి అవకాశం ఉంటుందన్ననరు. దానిని కూడా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, గ్రామ సర్పంచ్ రవణమ్మ, ఎంపీడీఓ వాసుదేవగుప్త, తహసీల్దార్ వెంకటర మణ, ఎస్ఐ నాగార్జునరెడ్డి, ఈఓపీఆర్డీ మహేంద్ర, ఏపీఓ వెంకటరమణ, దేశం నరేంద్రరెడ్డి, రమణారెడ్డి, మాజీ సర్పంచ్ జమాల్‌బాషా, అనసూయమ్మ, వడ్డు లక్ష్మిదేవి, సుభద్రమ్మ, పంట రామచంద్రారెడ్డి, విజయభాస్కర్ యాదవ్, గని హర్ష, చిందుకూరు సుదర్శన్‌రెడ్డి, కొరపోలూరు జయన్న, కొత్త బోయ మల్లికార్జున, దాసి నాగిరెడ్డి, ఐటీడీపీ బీవీఎనన రాజు, బాబునాయక్, మండలంలోని టీడీపీ నాయకులు, జనసేన నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అండగా నిలచి మానవత్వం చాటుకున్నప్పుడే అరుదైన గౌరవం : ఆకుల సలాం

: వెంకటాపురం పదోతరగతి విద్యార్థి అమృతకు రూ.10వేలు ఆర్థిక సహాయం
: మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం జయంతి వేడుకల సందర్భంగా ఘన సన్మానం



**ఆత్మకూరు, అక్టోబర్15, ప్రభాతవార్త:**
మిసైల్ మ్యాన్‌గా పేరు గాంచి దేశానికే కీర్తి, గౌరవం ప్రతిష్టాలు సంపాదించి ప్రపంచ దేశాలు నిరుపేద కుటుంబాల వైపు చూసే విదంగా సేవలు అందించిన డాక్టర్ ఎపిజె.అబ్దుల్‌కలాం సేవలు తలపించే విదంగా ఆనాథలకు, ఆర్థిక స్థోమత లేని నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయ సహకరాలు అందిస్తూ సంపాదించిన దాంట్లో పేదవారికి సహాయం అందించే విదంగా నేను ఉన్నాన్నంటు ముందుకు వెళ్తున్న రియల్‌ఎస్టేట్ వ్యాపారి సామాజిక వేత్త ఆకుల సలాం సేవలు మరువలేనివి అని పలువురు ప్రశంసలు కురిపంచారు. మంగళవారం పట్టణంలోని జగద్గురు మఠంలో జరిగిన జయంతి వేడుకల సందర్భంగా మండల పరిధిలోని వెంకటాపురం జిల్లా ప్రాధామిక ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు లేక నానమ్మ దగ్గర జీవనం కొనసాగిస్తున్న అమృత పదోతరగతి చదువుతున్న విద్యార్థికి రూ.10వేలు ఆకుల సలాంబాష ఆర్థిక సహాయం డిఎస్పీ రామాంజి నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల సలాం మాట్లాడుతూ మానవత దృపదంతో ఆపదలో ఉన్న వారికి సహయంను అందించి వారికి అండగా నిలచిన్నప్పుడు సమాజంలో అరుదైన గౌరవం వస్తుందని అన్నారు. నేటి యువతరం సామాజిక సేవతో ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులకు ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలకు అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు చిన్నారులకు ఆర్థిక సహాయం అందించి ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచారు. రాబోయో రోజులో దేశం కోసం ఎన్నో సేవలు అందించిన అబ్దుల్‌కలాం సేవలను స్మరించుకుంటూ తోచినంత సహాయంను పేద ప్రజలకు అందించే విదంగా తమసేవలను విస్తృతంగా కొనసాగిస్తామని రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆకుల సలాం తెలిపారు. అనంతరం ఎపియుడబ్ల్యుజె స్మారక కన్వీనర్, గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు జవహర్ నాయక్, డిఎస్పీ రామాంజి నాయక్, మండల విద్యాశాఖ అధి కారి సురేష్, విశ్వహిందు పరిషత్ వాసుదేవరెడ్డి, పలువురు ఘనంగా పూలమాల, దుశ్శాలవతో సన్మానం చేసి అబ్దుల్‌కలాం మెమోంటోను ప్రశంస పత్రాన్ని అందజేయడంతో ఆకుల సలాంబాష ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈనెల 17న వాల్మీకి జయంతి రాష్ట్ర పండుగను జయప్రదం చేయండి

-టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 15, ప్రభాతవార్తః**
ఈనెల 17 గురువారం వాల్మీకి జయంతి రాష్ట్ర పండుగను జయప్రదం చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి పేర్కొన్నారు. 17న జిల్లా కలెక్టరేట్ సునయన అడిటోరియం నందు మహర్షి శ్రీశ్రీశ్రీ వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని పూర్తిగా అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని వేడుకలకు జిల్లా మంత్రి టీజీ భరత్‌తో పాటు శాసన సభ్యులు, మండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులు, ముఖ్యనేతలు హాజరుకానున్నారని జిల్లాలో అన్నివర్గాల ప్రజానీకం హాజరయి వాల్మీకి జయంతి వేడుకలను జయప్రదం చేయాల్సిందిగా టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బిసిసెల్ పార్లమెంటు అధ్యక్షులు సత్రం రామకృష్ణుడులు విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముని గురించి ఈరోజు తెలుసుకోగలుగుతున్నారంటే వాల్మీకి మహర్షిగారే కారణమని అనాడు రామాయనాన్ని రచించి దేశానికి ఒక ఆదర్శమూర్తి చరిత్రను తెలుసుకునే అవకాశాన్ని కలుగజేసిన మహనీయులు మహర్షి వాల్మీకి. అలాంటి మహనీయుని జన్మదిన వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించేందుకు నిర ్ణయించినందుకు రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమ ంత్రి పవన్ కళ్యాణ్‌కు ఈసందర ్భంగా ధన్యవాదాలు తెలిపారు.
**పల్లె పండుగః** రాష్ట్ర ప్రభుత్వం గ్రామ స్వరాజ్యాన్ని కాపాడుతూ గ్రామీణ ప్రాంతాలకు కావాల్సినటువంటి వసతుల కల్పనకు రూ.4,500 కోట్లు కేటాయించిందని దీని దా ్వరా సిసి రోడ్లు, గోకులాలు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి వసతులు కల్పించేందుకు మార్గం సుగమం అయిందన్నారు. ఈవారం రోజుల్లో చేపట్టన పనులను సంక్రాంతిలోగ పూర్తిచేసి ప్రారంభోత ్సవాలు చేయడం జరుగుతుందన్నారు. జగన్ హయాంలో గ్రామ పంచాయితీ నిధులు స్వాహాచేస్తే ప్రస్తుత ప్రభుత్వం వాటికి నిధులిచ్చి గ్రామాభివృద్ధికి కృషిచేస్తుందని వివరించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు రామాంజనేయులు, యస్ షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



**కర్నూలు మున్సిపల్, అక్టోబర్ 15, ప్రభాతవార్తః**
నగరంలో శివారు ప్రాంతాల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అన్నారు. మంగళవారం 19వ వార్డు జోహరాపురం బీడి కార్మికుల కాలనీలో కమిషనర్ అధికారులతో కలిసి పర్యటించారు. తమ కాలనీలో మురుగుకాల్వలు లేక ఇబ ్బందులు పడుతున్నామని వర్షాలు కురిస్తే రహదారులు అధ్వానంగా తయారవుతాయని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కమిషనర్ వర్షాలకు అధ్వానమ వుతున్న రహదారులపై తక్షణమే తాత్కాలిక నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని మురుగుకాల్వల నిర్మాణాలకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈ శేషసాయి, ఏఈ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారుడు ఆర్ రాజు, కాలనీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఆర్డీఓ భరత్ నాయక్



**పత్తికొండ, అక్టోబరు 15, ప్రభాతవార్త**
పత్తికొండ రెవెన్యూ డివిజన్ అధికారిగా భరత్ నాయక్ నూతనంగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా పత ్తికొండ శాసనసభ్యులు కెఈ శ్యాంకుమార్‌ను మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే కెఈ శా ్యంకుమార్‌కు పూలబొకే అందచేసి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ పత్తికొండ రెవెన్యూ డివిజన్‌లో ఉన్న ప్రజలకు రెవెన్యూ పరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండ విధులు నిర్వహిస్తామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఆర్‌ఓ కేసులు కూడా త్వరగా పూర్తి చేసి రెవెన్యూ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు.

# వెల్దుర్తిలో తెదేపా సీనియర్ నాయకులు బొమ్మనశివశంకర్‌రెడ్డి అకాల మృతి

- శ్రద్ధాంజలి ఘటించిన డోన్ ఎమ్మెల్యే కోట్లసూర్యప్రకాష్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ కెఇ ప్రభాకర్, పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు,ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి,గౌరువెంకటరెడ్డి...





**వెల్దుర్తి, అక్టోబర్15, ప్రభాతవార్త**
వెల్దుర్తి పట్టణానికి చెందిన తెదేపా సీనియర్ నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున కర్నూలు ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఇతను వెల్దుర్తి రైతుసహకార పరపతి సంఘం (సొసైటీ ఛైర్మెన్)గా 20 సంవత్సరాలు ఏకగ్రీవంగా ఎన్నికై రైతులకు విశేష సేవలు అందించారు. బొమ్మన శివశంకర్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కోట ్ల విజయభాస్కర్‌రెడ్డికి, కెఇ మాదన్నకు అత్యంత ఆప్తుడు, ఆత్మీయుడుగా ఉండి సేవలు అందించాడు. బ్రహ్మగుండం, రేణుక ఎల్లమ్మ ఆలయాల అభివృద్ధికి పాటుపడ్డారు. యువనాయకులను పార్టీలకు అందించిన ఘనత ఆయనదే. ఈయన మరణవార్త విన్న వెంటనే మాజీ కేంద్రమ ంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కెఇ ప్రభాకర్, పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు, ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి, గౌరువెంకటరెడ్డి తో పాటు పలువురు పార్టీల నాయకులు బొమ్మన శివ శంకర్‌రెడ్డి పార్థీవదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. పత ్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు బొమ్మన శివశంకర్‌రెడ్డి పాడె మోశారు. పార్టీ జెండాను ఆయనపై కప్పి నివాళులు అర్పించి ఆయన కుమారుడు బొమ్మన రమాకాంత్‌రెడ్డిని శ్యాంబాబుతో పాటు పలువురు పరామర్శించారు. ఈ సందర్భంగా కోట్ల, కెఇ ప్రభాకర్‌లు మాట్లాడుతూ బొమ ్మన శివశంకర్‌రెడ్డి అకాల మృతి తెదేపాకు తీరనిలోటన్నారు. సంపాదనే లక్ష్యంగా కాకుండా ప్రజలకు సేవ చేయడంలో తనదైన గుర్తింపు పొందిన నేతగా ఎదిగారు. పార్టీలకు అతీంగా అభిమానుల్ని సంపాదించుకున్న నేత శివశంకర్‌రెడ్డి. ప్రజాసంఘాలు, వివిధ పార్టీల నాయకులు వేలాదిగా తరలివచ్చి తమ అభిమాన నేతకు కడసారి చూసుకొని కన్నీటి వీడ్కోలు పలికారు. అంత్యక్రియలకు సైతం భారీగా గ్రామప్రజలు, పార్టీల నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి, యల్.నగరం విజయ మోహన్ రెడ్డి, బోయినపల్లి కాంతారెడ్డి, బొమ్మనపెద్దిరెడ్డి, తెదేపా మండల అద్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, వెల్దుర్తి ఎంపిటిసి బొమ్మనరవి రెడ్డి, మాజీ జడ్పీటిసి సమీర్‌కుమార్‌రెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, ఎరుకల చెరువు శివ, వీరభద్రుడు, మెకానిక్ నారాయణగౌడ్, రామచంద్రనాయుడు, సుధాకర్‌గౌడ్, బజారు, రాఘవేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

-ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి



**బండిఆత్మకూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్తః** అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వ ధ్యేయమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నారాయణపురం, లింగాపురం, ఈర్న పాడు, బి కోడూరు గ్రామాల్లో పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలను ప్రారంభించారు. నారాయణపురం గ్రామంలో రూ.18 లక్షలతో నూతన సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ, లింగాపులంలో కోటిరూపాయలతో నూతన సిసి రోడ్డు, ఈర్నపాడులో రూ.25 లక్షలతో సిసి రోడ్డు, బి కోడూరులో రూ.21.50 లక్షలతో నూతన సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈసందర ్భంగా మాట్లాడుతూ ఉపాధి హామి పథకం ద్వారా బండిఆత్మకూరు మండలంలో రూ.3.73 కోట్ల అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. గత ఐదు సంవత ్సరాల్లో వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టలేదనా ్నరు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల్లోనే అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత ఐదు సంవత ్సరాల్లో వైసీపీ పాలనో రాష్ట్రం అధోగతిపాలయిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అవినీతి చేసిన నాయకులకు శ్రీకృష్ణ జన్మస్థలంలో ఉంచాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో రూ.20 కోట్ల నిధులతో పల్లెల అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లెల అభివృద్ధి కోసమే పల్లె పండుగ పంచాయితీ వారోత ్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, టిడిపి నాయకులు భరద్వాజ శర్మ, మనోహర్‌రెడ్డి, పరుశురాంరెడ్డి, హేమ సుందర్‌రెడ్డి, వెంగల్‌రెడ్డిపేట శ్రీనివాసులు, చలమయ్య, అంకిరెడ్డి, మల్లేషరావు, యలగల తిరుపాలు, మోక్షేశ్వర్‌రెడ్డి, షేక్ బాబు, పిట్టం ప్రతాప్‌రెడ్డి, పిట్టం రామకృష్ణారెడ్డి, పిట్టం నాగవర్ధన్‌రెడ్డి, తోట శ్రీనివాసులు, పంచాయితీ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



**ఆళ్లగడ్డ, అక్టోబర్ 15, ప్రభాతవార్తః**
ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత ్త ఎపిజె అబ్దుల్ కలాం జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఆళ్లగడ్డ పట్టణ సిఐ చిరంజీవి తెలిపారు. మంగళవారం స్థానిక పట్టణ పోలీస్‌స్టేషన్ అవరణలో ప్రపంచ విద్యార్థుల దినోత ్సవం పురస్కరించుకొని మిస్సైల్ మ్యాన్ అఫ్ ఇండియా, మాజీ 11వ రాష్ట్రపతి, భారత రత్న ఏపీజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అండ్ అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర ్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆళ్లగడ్డ టౌన్ సిఐ చిరంజీవి, టౌన్ ఎస్ఐ జయన్నలు హాజరయి ఏపీజె అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం అపుస్మ అధ్యక్షులు టి అమీర్‌బాషా మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం రచయితగా, ఇంజనీర్‌గా, శాస్త్రవేత్తగా, ప్రొఫెసర్‌గా, రాష్ట్రపతిగా దేశానికి చేసిన సేవలు భారతీయుల గుండెల్లో చిరస్మరణీయమని తెలిపారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి వై చంద్రశేఖర్, ఐడిఎస్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ఏపీజె అబ్దుల్ కలాం అమర్ రహే భారత్ మాతకి జై అంటూ నినాదాలు చేశారు.

# టి.డి.పితోనే గ్రామాల అభివృద్ధి

: ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్



**క్రిష్ణగిరి, అక్టోబర్15, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్ అన్నారు. మంగళవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా టి.గోకులపాడు, తొగర్చెడు, రామకృష్ణాపురం గ్రామాల్లో పాల్గోని భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిధిగా కర్నూలు టి.డి.పి జిల్లా అద్యక్షుడు తిక్కారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మాటలు చెప్పారే గాని అక్కడ అభివృద్ది పనులు చేయలేదన్నా రు.టి.డి.పి అదికారంలోకి వచ్చి వంద రోజుల్లోనే గ్రామాల అభివృద్ది చెందాలని రహదారుల ను నిర్మిస్తున్నామన్నారు. పల్లెల్లో మౌళిక వసతులు కల్పిస్తే అబివృద్ది జరుగుతుదన్నారు. రోడ్లు బాగుంటే పట్టణాలకు పల్లెలకు రాకపోకలు పెరిగి వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముకోవడానికి సులువు అవుతుందన్నారు. టి.గోకులపాడుకు బ్రిడ్జిని త్వరలోనే చేపడతామన్నారు. వెల్దుర్తి వరకు బి.టి రోడ్డు నిర్మిస్తామన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చే యాలని అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అదికారి వెంకటలక్ష్మియం.పి.డి.ఓ మోహన్‌కుమార్, టి.డి.పి జిల్లా కార్యవర్గసభ్యులు నబిసాహెబ్, టి.గోకులపాడు సర్పంచు రామాంజినేయులు, తొగర్చెడు సర్పంచు రేణుకమ్మ, క్రిష్ణగిరి సర్పంచు వరలక్ష్మి, టి.డి పినాయకులు మాదవపురం ప్రసాదు, గురుస్వామి, రఫిసాహెబ్, లతీఫ్, తొగర్చెడు రామాంజినేయు లు, శివరాముడు, రామకృష్ణాపురం దామెదర్‌నాయుడు, క్రిష్ణగిరి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పల్లె అభివృద్ధి చేస్తాం

: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**నందికొట్కూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ప్రతి పల్లెను తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని శాసనసభ్యులు గిత్తా జయసూర్య తెలిపారు. మంగళవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వడ్డెమాన్ గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్లు వేసేందుకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు గత ప్రభుత్వం పల్లెల అభివృద్ధిని పట్టించుకోలేదని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం అభివృద్ధిని గ్రామాలతోనే ప్రారంభించిందని, రోడ్లకు, డ్రైనేజీలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామచంద్రుడు, ఎం.పి.డి.ఓ. సుబ్రమణ్యం శర్మ, ఈఓఆర్డీ నాయక్, వివిధ శాఖల అధికారులు, టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, సత్యంరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, అల్లిఉశేన్, దిలీప్‌నాయుడు, స్తానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పోటెత్తిన వినతులు



**మిడుతూరు, అక్టోబర్15, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన మిడుతూరులోని మండల అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికకు జనాలు తమ సమస్యలను వినతి పత్రాలతో ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ న్యాయపరమైన సమస్యలని వెంటనే పరిష్కరిస్తామని, వీటన్నిటినీ ఒక నివేదిక తయారు చేసి ఆయాశాఖల అధికారులు పరిశీలించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాష్ట్రం సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఎంతో వేగంగా అభివృద్ధిలో అడుగులు ముందుకు పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, ఎంపీడీఓ దశరథరామయ్య, తహసీల్దార్ శ్రీనివాసులు, ఈఓపీఆర్డఈ సంజన, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్ననరు.

# వైసిపి నుండి బిజెపిలో చేరిన వంద కుటుంబాలు



**ఆదోని అర్బన్, అక్టోబరు 15, ప్రభాతవార్త**
పట్టణంలోని 22వ వార్డు లేబర్ కాలనీ మరియు గడ్డమీద వీధికి చెందిన వంద కుటుంబాలు 35వ వార్డు అమరావతినగర్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారధి వాల్మీకి సమక్షంలో వైసిపి పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్థసారథి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే పార్థసారథి పట్టణ అభివృద్ధి కోసం రోజుకు 15గంటలు పనిచేస్తూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని అందువల్ల ఆయన చేసే అభివృద్ధికి ఆకర్షితులై స్వచ్ఛంధంగా బిజెపిలోకి చేరుతున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ది కోసం కలిసి వచ్చే ప్రతిఒక్కరిని కలుపుకుని వెళుతూ బిజెపి పార్టీ అభివృద్ధికి నిరంతరం చేరికలు కొనసాగిస్తామని లలితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో యంకప్ప, నాగరాజు, నరసప్ప, అయ్యప్ప, ఉరుకుం దవ్వ, నాగరాజు, ఉస్మాన్, ఉసేన్ బి, భారతి తదితరులు పాల్గొన్నారు.